మన
# నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక

RNI : TGTEL/25/A4284

www.mananationalistvoice.com epaper.mananationalistvoice.com

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 184 | 01 సోమవారం, జూన్ 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం

రిపోర్టర్లు కావలెను

మన నేషనలిస్ట్ వాయిస్ తెలుగు దిన పత్రిక

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.

ఇంకెందుకు ఆలస్యం...

9666023180.8096660656 నంబర్లకు

## పూటకో పార్టీ మారుతవ్..
## నువ్వా నా గురించి మాట్లాడుతున్నవ్

### - సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు ఫైర్

(నేషనలిస్ట్ వాయిస్)



పంద్రాగస్టుకల్లా రుణమాఫీ చేస్తమని దేవుడి మీద ఒట్టు పెట్టి మాట తప్పినోడు. ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం సందర్భంగా సిద్దిపేటకు వచ్చి45 రోజుల్లో 9 వేల కోట్లు రైతుల అకౌంట్లలో రైతు బంధు డబ్బులు వేస్తా అని మాట తప్పిన ఈ రేవంత్ రెడ్డి మాటలకు ఓ విలువ ఉన్నదా..? అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. తాను పార్టీ మారే వ్యక్తి అంటూ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

వివరాలు 2లో



## కాంగ్రెస్ వచ్చాక ఇండ్లు కూల్చుడు తప్ప..
# కట్టుడు లేదు..

(నేషనలిస్ట్ వాయిస్)

కంటోన్మెంట్‌లో ఆరువేల ఇందిరమ్మ ఇండ్లను కట్టిస్తానని ఉప ఎన్నికల ప్రచారంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గుర్తుచేశారు. బాంబులేటి అబద్ధాలు చెప్పి రెండేళ్లు గడిచిపోయిందని.. కనీసం ఆరు ఇండ్లు కూడా కట్టలేదని మండిపడ్డారు. కంటోన్మెంట్‌లో ఆరువేల ఇందిరమ్మ ఇండ్లను కట్టిస్తానని ఉప ఎన్నికల ప్రచారంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గుర్తుచేశారు. బాంబులేటి అబద్ధాలు చెప్పి రెండేళ్లు గడిచిపోయిందని.. కనీసం ఆరు ఇండ్లు కూడా కట్టలేదని మండిపడ్డారు. కనీసం ఆరు ఇటుకలు కూడా పేర్చలేదని అన్నారు.కంటోన్మెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం ఆదివారం జరిగింది.

వివరాలు 2లో



## క్యాన్సర్ చికిత్సలో నిమ్స్
# మరో ముందడుగు..
### - ఖరీదైన పరీక్షలు
### ఇక ఉచితం

(నేషనలిస్ట్ వాయిస్)

హైదరాబాద్ నిమ్స్‌లో త్వరలో లిక్విడ్ బయాప్సీ సేవలు ప్రారంభం రక్త నమూనాతోనే క్యాన్సర్ దశ, తీవ్రతను గుర్తించే ఆధునిక పరీక్ష ఇప్పటికే 1443 మందికి ఉచితంగా ఎన్‌జీఎస్ జన్యు పరీక్షలు పూర్తి ఆరోగ్యశ్రీ కింద ఈ ఖరీదైన పరీక్షలన్నీ ఉచితంగా అందించనున్నట్లు వెల్లడి పేద, మధ్యతరగతి రోగులకు ప్రపంచస్థాయి క్యాన్సర్ వైద్యం అందించడమే లక్ష్యం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రి క్యాన్సర్ వైద్య రంగంలో సరికొత్త చరిత్ర సృష్టించేందుకు సిద్ధమవుతోంది. క్యాన్సర్ మహమ్మారిని ప్రాథమిక దశలోనే గుర్తించి, రోగికి ప్రత్యేకమైన చికిత్స అందించే లక్ష్యంతో మరో కీలక ముందడుగు వేసింది.అత్యాధునిక 'లిక్విడ్ బయాప్సీ' పరీక్షలను త్వరలోనే రోగులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప ప్రకటించారు.

వివరాలు 2లో

# ఆ విషయం చిట్‌చాట్‌లో చెప్పడం కాదు...



### అధికారికంగా ప్రకటించాలి - కవిత డిమాండ్

(నేషనలిస్ట్ వాయిస్)


రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్‌పై చిట్‌చాట్‌లో కాకుండా అధికారికంగా ప్రకటించాలన్న కవితరైతు డిస్కం పేరుతో మిగతా డిస్కంలను ప్రైవేటీకరించేందుకు కుట్ర జరుగుతోందని ఆరోపణ ఈ ప్రైవేటీకరణ కుట్రను అడ్డుకునేందుకు సుప్రీంకోర్టు వరకు వెళతామని హెచ్చరిక రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అంశంపై మీడియా చిట్‌చాట్‌లో మాట్లాడటం కాదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారికంగా ప్రకటించాలని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఆదివారం బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. వ్యవసాయానికి మీటర్లు బిగించేది లేదని కూడా ప్రభుత్వం స్పష్టంగా చెప్పాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలతో ముందుకెళుతున్నాయని ఆమె మండిపడ్డారు.

వివరాలు 2లో

# ఇరాన్‌తో డీల్‌పై ట్రంప్ వెనకడుగు...

### - చర్చలంటూనే దాడి హెచ్చరికలు

(నేషనలిస్ట్ వాయిస్)



ఇరాన్‌తో ఒప్పందంపై ట్రంప్ అధ్యక్షతన భేటీ ఎలాంటి నిర్ణయం తీసుకోకుండానే ముగిసిన సమావేశం అణ్వాయుధాన్ని వదులుకోవాలి, హర్మూజ్ జలసంధిని తెర వాలని యూఎస్ షరతులు ఒప్పందం విఫల మైతే దాడులకు సిద్ధమని ప్రకటిం చిన అమె రికా రక్షణ మంత్రి చర్చలపై నమ్మకం లేదని, క్షిపణులే తమ బలమని ఇరాన్ స్పష్టీకరణ

వివరాలు 2లో

# విశాఖ రైల్వే జోన్ రేపటి నుంచే...

### - జూన్ 1 నుంచి విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రారంభం

(నేషనలిస్ట్ వాయిస్)



ఇది చారిత్రాత్మక మైలురాయి అని సీఎం చంద్రబాబు వ్యాఖ్య దశాబ్దాల కల నెరవేరిందని హర్షం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి ఆకాంక్షను నెరవేర్చిన ప్రధాని మోదీకి, రైల్వే మంత్రికి ధన్యవాదాలు ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఈ జోన్ కీలకం కానుందని వెల్లడి.

వివరాలు 2లో

## అమెరికా డ్రోన్‌ను కూల్చివేసిన ఇరాన్.. ముదురుతున్న ఉద్రిక్తతలు

- అమెరికా ఎంక్యూ-1 డ్రోన్‌ను కూల్చివేసినట్లు ఇరాన్ ప్రకటన - తమ జలాల్లోకి శత్రుత్వ కార్యకలాపాల కోసం రావడంతోనే కూల్చామని వెల్లడి- గతవారం కూడా ఒక అమెరికన్ డ్రోన్‌ను కూల్చివేశామన్న ఇరాన్- ఇరాన్‌పై ఆత్మరక్షణ దాడులు చేశామని అమెరికా ప్రకటన
- పరస్పర దాడులతో ఇరు దేశాల మధ్య తీవ్రస్థాయికి ఉద్రిక్తతలు



2 లో

# మక్క ఈ-వేలం విధానంలో మార్పు

హైదరాబాద్, మే 30 (నేషనలిస్ట్ వాయిస్)



వానకాలానికి సంబంధించి తెలంగాణ మార్‌ఫెడ్ సేకరించిన మకజొన్న విక్రయాల్లో రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన వినూత్న ఈ-వేలం వి ధానం ద్వారా మునుపటికంటే రూ.20 2.56 కోట్ల అదనపు ఆదాయం లభించినట్లు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు శనివారం ప్రకటనలో వెల్లడించారు. వానకాలానికి సంబంధించి తెలంగాణ మార్‌ఫెడ్ సేకరించిన మకజొన్న విక్రయాల్లో రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన వినూత్న ఈ-వేలం వి ధానం ద్వారా మునుపటికంటే రూ.20 2.56 కోట్ల అదనపు శనివారం ప్రకటనలో వెల్లడించారు.

# కోర్టుకు హాజరైన సీఎం రేవంత్

(నేషనలిస్ట్ వాయిస్)



కొవిడ్ నిబంధనలకు విరుద్ధంగా ఎన్నికల ప్రచారం నిర్వహించినందుకు కమలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసు విచారణ నిమిత్తం సీఎం రేవంత్‌రెడ్డి శనివారం ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరయ్యారు. కొవిడ్ నిబంధనలకు విరుద్ధంగా ఎన్నికల ప్రచారం నిర్వహించినందుకు కమలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసు విచారణ నిమిత్తం సీఎం రేవంత్‌రెడ్డి శనివారం ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరయ్యారు. ఈ కేసు విచారణకు హాజరుకావాలని జడ్జి శ్రీదేవి ఇచ్చిన ఆదేశాల మేరకు ఎగ్జామినేషన్ ప్రక్రియకు రేవంత్ హాజరయ్యారు.ఎన్నికల సమయంలో కొవిడ్ నిబంధనల్ని ఉల్లంఘించారని, అనుమతి లేకుండా ప్రచారం నిర్వహించారని సాక్షులు వాంగ్మూలం ఇవ్వడంపై జడ్జి శ్రీదేవి ప్రశ్నించగా.. అలాంటిదేమీ లేదని, తప్పు చేయలేదని సీఎం బదిలిచ్చారు. విచారణను జూన్ 4కు వాయిదా వేస్తూ జడ్జి ఉత్తర్వులు జారీ చేశారు.

వివరాలు 2లో

# ఇరాన్‌తో డీల్‌పై ట్రంప్ వెనకడుగు..

మొదటి పేజీ తరువాయి

ఇరాన్‌తో అణు ఒప్పందంపై తుది నిర్ణయం తీసుకునేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షతన వైట్‌హౌస్‌లో జరిగిన కీలక సమావేశం ఎలాంటి నిర్ణయం తీసుకోకుండానే ముగిసింది. సుమారు రెండు గంటల పాటు జరిగిన ఈ భేటీ నుంచి ట్రంప్ ఏ నిర్ణయం ప్రకటించకుండానే వెళ్ళి పోయా రని అసోసియేటెడ్ ప్రెస్ (ఏపీ) పేర్కొంది. దీంతో ఇరు దేశాల మధ్య కుదిరిందని భావించిన తాత్కాలిక ఒప్పందం భవిష్యత్తుపై నీలినీడలు కమ్ముకున్నాయి. ఈ సమావేశానికి ముందు ట్రంప్ సోషల్ మీడియాలో స్పందిస్తూ, ఇరాన్‌తో ఒప్పందం జరగాలంటే కొన్ని కఠిన షరతులు విధించారు. సంఘర్షణల కారణంగా మూతపడిన హర్మూజ్ జలసంధిని తిరిగి తెరవాలని, ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధాన్ని తయారు చేయబోమని స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇరాన్ వద్ద ఉన్న శుద్ధి చేసిన యురేనియంను తమకు అప్పగించాలన్నది కూడా తమ ప్రధాన షరతుల్లో ఒకటని ట్రంప్ స్పష్టం చేశారు. అయితే, అమెరికా పెడుతున్న ఈ షరతులను ఇరాన్ మొదటి నుంచి వ్యతిరేకిస్తోంది. ఒకవైపు చర్చల ప్రక్రియ కొనసాగుతుండగానే, అమెరికా తన కఠిన వైఖరిని ప్రదర్శించింది. ఒప్పందం కుదరకపోతే ఇరాన్‌పై మళ్లీ దాడులు ప్రారంభించడానికి తాము సిద్ధంగా ఉన్నామని అమెరికా యుద్ధ కార్యదర్శి పీట్ హెగ్సెత్ హెచ్చరించారు. సింగపూర్‌లో జరిగిన షాంగ్రీ-లా డైలాగ్‌లో ఆయన మాట్లాడుతూ.. "అవసరమైతే దాడులను పునఃప్రారంభించే సామర్థ్యం మాకుంది. మా ఆయుధ నిల్వలు అందుకు పూర్తిగా సిద్ధంగా ఉన్నాయి" అని వ్యాఖ్యానించారు. అధ్యక్షుడు ట్రంప్ ఒక మంచి ఒప్పందం కోరుకుంటున్నారని, కానీ ఇరాన్ అణు ఆశయాలను అరికట్టేలా అది ఉండాలని స్పష్టం చేశారు. మరోవైపు అమెరికా దౌత్యపరమైన హామీలపై తమకు నమ్మకం లేదని ఇరాన్ తెలిపింది. గతంలో చర్చలు జరుగుతున్నప్పుడే తమపై రెండుసార్లు దాడులు జరిగాయని గుర్తుచేసింది. ఇరాన్ రాయభారి మహమ్మద్ బఘేర్ ఖలీబాఫ్ మాట్లాడుతూ.. "మాకు హామీలు లేదా మాటలపై నమ్మకం లేదు, కేవలం చర్యలనే విశ్వసిస్తాం. చర్చల ద్వారా కాదు, క్షిపణుల ద్వారానే మాకు రాయితీలు లభిస్తాయి" అని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ మాజీ కమాండర్ మొహసెన్ రెజాయీ కూడా ట్రంప్ ఉద్దేశాలను అనుమానించారు. దౌత్యానికి ట్రంప్ మూడోసారి ద్రోహం చేస్తున్నారని, చర్చల పేరుతో ఇతర లక్ష్యాలను నెరవేర్చుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. ఈ పరిణామాలతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు మళ్లీ పెరిగాయి.

# అమెరికా డ్రోన్‌ను కూల్చివేసిన ఇరాన్.. ముదురుతున్న ఉద్రిక్తతలు

మొదటి పేజీ తరువాయి

అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. తాజాగా తమ గగనతలంలోకి ప్రవేశించిన అమెరికాకు చెందిన ఎంక్యూ-1 డ్రోన్‌ను కూల్చివేసినట్లు ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) ఆదివారం ప్రకటించింది. శత్రుత్వ కార్యకలాపాలు నిర్వహించే ఉద్దేశంతో తమ జలాల్లోకి ప్రవేశించిన ఈ డ్రోన్‌ను వెంటనే గుర్తించి, గగనతల రక్షణ క్షిపణులతో కూల్చివేసినట్లు ఐఆర్‌జీసీ ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ విషయాన్ని ఇరాన్ ప్రభుత్వ వార్తా సంస్థ వెల్లడించింది. ఇటీవలి కాలంలో ఇరు దేశాల మధ్య దాడులు, ప్రతిదాడులు పెరిగాయి. గత మంగళవారం కూడా అమెరికాకు చెందిన ఎంక్యూ-9 డ్రోన్‌ను తమ గగనతల రక్షణ విభాగాలు కూల్చివేశాయని ఐఆర్‌జీసీ తెలిపింది. అమెరికా కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే ప్రతీకారం తీర్చుకునే హక్కు తమకు ఉందని అప్పుడే ఇరాన్ హెచ్చరించింది. తమ గగనతలంలోకి ప్రవేశించిన ఒక యుద్ధ విమానంపై కూడా కాల్పులు జరిపినట్లు స్థానిక మీడియా కథనాలు పేర్కొన్నాయి. మరోవైపు, ఇరాన్‌పై తాము 'ఆత్మరక్షణ దాడులు' చేసినట్లు అమెరికా ప్రకటించింది. సోమవారం దక్షిణ ఇరాన్‌లోని క్షిపణి ప్రయోగ కేంద్రాలు, మైన్‌లను అమర్చేందుకు ప్రయత్నిస్తున్న పడవలపై దాడులు చేసినట్లు యూఎస్ సెంట్రల్ కమాండ్ (సెంట్రకామ్) తెలిపింది. "మా దళాలను ఇరాన్ నుంచి వచ్చే ముప్పుల నుంచి కాపాడుకోవడానికే ఈ దాడులు నిర్వహించాం. కాల్పుల విరమణ కొనసాగుతున్నప్పటికీ, మా దళాల రక్షణకు కట్టుబడి ఉన్నాం" అని సెంట్రకామ్ ప్రతినిధి టిమ్ హాకిన్స్ ఒక ప్రకటనలో తెలిపారు. అంతేకాకుండా, గురువారం రాత్రి కూడా ఇరాన్‌లోని ఒక సైనిక స్థావరంపై అమెరికా దాడులు నిర్వహించింది. ఈ స్థావరం అమెరికా దళాలకు, వాణిజ్య నౌకలకు ముప్పుగా పరిణమించిందని వాషింగ్టన్ పేర్కొంది. ఇదిలా ఉండగా, గురువారం తెల్లవారుజామున హర్మూజ్ జలసంధి సమీపంలోని ఇరాన్ ఓడరేవు నగరం బందర్ అబ్బాస్‌కు తూర్పున మూడు భారీ పేలుళ్లు వినిపించినట్లు ఇరాన్ వార్తా సంస్థ ఫార్స్ రిపోర్ట్ చేసింది. ఇరాన్ అణు కార్యక్రమం తమకు ముప్పుగా పరిణమించిందని, అణ్వాయుధాలను అభివృద్ధి చేయాలని చూస్తోందనే కారణంతోనే ఇజ్రాయెల్‌తో కలిసి ఈ పోరాటం చేస్తున్నామని అమెరికా వాదిస్తోంది.

# క్యాన్సర్ చికిత్సలో నిమ్స్ మరో ముందడుగు.. ఖరీదైన పరీక్షలు ఇక ఉచితం

మొదటి పేజీ తరువాయి

కేవలం రక్త నమూనా ద్వారానే క్యాన్సర్ దశ, దాని తీవ్రతను గుర్తించే ఈ విప్లవాత్మక సేవలను ఆరోగ్యశ్రీ కింద పూర్తిగా ఉచితంగా అందించనుండటం క్యాన్సర్ రోగులకు పెను ఊరటనిచ్చే అంశం. సాధారణంగా క్యాన్సర్ నిర్ధారణకు కణితి నుంచి కొంత భాగాన్ని శస్త్రచికిత్స ద్వారా తీసి 'టిష్యూ బయాప్సీ' చేస్తారు. ఇది రోగికి కొంత బాధ కలిగించే ప్రక్రియ. దీనికి భిన్నంగా, లిక్విడ్ బయాప్సీ విధానంలో కేవలం ఒక రక్తపు చుక్కతోనే శరీరంలో వ్యాపించిన క్యాన్సర్ కణాల డీఎన్‌ఏను విశ్లేషించి వ్యాధి తీవ్రతను గుర్తిస్తారని నిమ్స్ పాథాలజీ విభాగాధిపతి డాక్టర్ శాంతవీర్ జి. ఉప్పిన్ వివరించారు. దీనివల్ల రోగికి ఎలాంటి కోత, శస్త్రచికిత్స అవసరం ఉండదు. ఇప్పటికే నిమ్స్‌లోని క్యాన్సర్ జీనోమిక్స్ సెంటర్‌లో 'నెక్స్ట్ జనరేషన్ సీక్వెన్సింగ్' (ఎన్‌జీఎస్) టెక్నాలజీతో రోగులకు మెరుగైన సేవలు అందిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ 'డైమండ్ ప్రాజెక్టు'లో భాగంగా ఈ సేవలను ప్రారంభించారు. క్యాన్సర్‌కు కారణమయ్యే జన్యుపరమైన మార్పులను గుర్తించి, రోగి శరీరతత్వానికి అనుగుణంగా 'టార్గెటెడ్ థెరపీ' అందించడానికి ఈ పరీక్షలు కీలకం. 2024 నుంచి ఇప్పటివరకు సుమారు 1,443 మంది రోగులకు ఈ ఖరీదైన జన్యు పరీక్షలను పూర్తిగా ఉచితంగా నిర్వహించి, వారికి మెరుగైన చికిత్స అందించినట్లు డాక్టర్ బీరప్ప తెలిపారు. కార్పొరేట్ ఆసుపత్రుల్లో లక్షల రూపాయలు ఖర్చయ్యే ఎన్‌జీఎస్, లిక్విడ్ బయాప్సీ వంటి అత్యంత ఆధునిక పరీక్షలను ప్రభుత్వ ఆసుపత్రిలో, అదీ ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా అందించడం ఒక చారిత్రాత్మక నిర్ణయం. ప్రభుత్వ మద్దతుతో నిమ్స్ అందిస్తున్న ఈ ప్రపంచస్థాయి వైద్య సేవలు, ఎందరో పేద, మధ్యతరగతి క్యాన్సర్ బాధితులకు పునర్జన్మను ప్రసాదించనున్నాయని వైద్య వర్గాలు భావిస్తున్నాయి.

# పూటకో పార్టీ మారుతవ్.. నువ్వా నా గురించి మాట్లాడుతున్నవ్

మొదటి పేజీ తరువాయి

సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి చిల్లరాయన.. ఇప్పటికీ చాలా సార్లు చిల్లర మాటలు మాట్లాడిండు. ఆయన మాటకు అసలు ఓ క్రెడిబులిటీ ఉందా..? నాలుగు పార్టీలు మారినోడు.. రోజుకు నాలుగు అబద్దాలు మాట్లాడేటోడు. 400 అబద్ధపు హామీలిచ్చి అడ్డదారిలో అధికారమెక్కినోడు. పంద్రాగస్టుకల్లా రుణమాఫీ చేస్తమని దేవుడి మీద ఒట్టు పెట్టి మాట తప్పినోడు. ఆయిల్‌ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం సందర్భంగా సిద్దిపేటకు వచ్చి45 రోజుల్లో 9 వేల కోట్లు రైతుల అకౌంట్లలో రైతు బంధు డబ్బులు వేస్తా అని మాట తప్పిన ఈ రేవంత్ రెడ్డి మాటలకు ఓ విలువ ఉన్నదా..? అని అన్నారు. అబద్దాలు చెప్పుడు.. అడ్డమైన మాటలు మాట్లాడుడు. అడ్డదారిలో అధికారాన్ని అనుభవించుడు. అబద్దాల గారడీతో కాలం వెళ్లదీసుడు తప్ప. నువ్వు చేసింది ఏమన్నా ఉన్నదా రేవంత్ రెడ్డి అని హరీశ్ రావు ప్రశ్నించారు. కనబడ్డ దేవుడి మీద ఒట్టు పెట్టి రుణమాఫీ ఎగబెట్టింది నువ్వు కాదా..? సిద్దిపేటకు వచ్చి 45 రోజుల్లో రైతు బంధు వేస్తా అని 65 రోజులైనా రైతు బంధు ఎగబెట్టింది నువ్వు కాదాడఅసలు నాలుగు పార్టీలు మారింది నువ్వు.. పూటకో పార్టీ మారి ఏ ఎండకు ఆ గొడుకు పట్టే రేవంత్ రెడ్డి నా గురించి మాట్లాడుతడా..? నేనిప్పటికీ వందసార్లు చెప్పిన నా జీవితమంతా కేసీఆర్.. నేను బతికున్నంత కాలం బీఆర్‌ఎస్ అని వందసార్లు.. ఇంకా వందసార్లు చెప్తా. అసలు నీకు నా గురించి మాట్లాడే నైతిక హక్కుందా..? గురువింద్ గింజ తనకింద నలుపు తెల్వదు అన్నట్లు పార్టీలు మారిన రేవంత్ రెడ్డి.. పుట్టుక బీఆర్‌ఎస్ చావు బీఆర్‌ఎస్‌లోనే అని గతంలో చెప్పిన మళ్లీ చెప్తున్న. నువ్వు పూటకో పార్టీ మారుతవ్.. ఇయ్యాళ్ల కూడా కాంగ్రెస్‌లో ఉన్నవ్.. మోదీ పాట పాడుతున్నవ్. బీజేపీ పాట పాడుతున్నవ్. రేపు యాడుంటవో తెల్వని నువ్వా నా గురించి మాట్లాడుతున్నవ్ అని అన్నారు. నైతికతకు, నిజాయితీకి కట్టుబడి నేను ఈ రాజీకీయాల్లో పనిచేశా. విలువలతో ఉన్నం.. నీకో విలువనే లేదు. అసలు నీ ఇంటిపేరు మార్చుకో.. ఎనుముల రేవంత్ రెడ్డివి కాదు.. నువ్వు అబద్దాల రేవంత్ రెడ్డివి అని ఫైర్ అయ్యారు.

# కోర్టుకు హాజరైన సీఎం రేవంత్

మొదటి పేజీ తరువాయి

ట్రాఫిక్ నిబంధనలను పాటించకుండా ఎన్నికల ప్రచారం నిర్వహించినందుకు హుజురాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులోనూ కోర్టు విచారణ చేపట్టింది. ఈ కేసులో కూడా తదుపరి విచారణను జూన్ 8కి వాయిదా వేసింది. ఇంకా చదావలసిన వార్తలు.. పాలమూరు ప్రాజెక్టులను పూర్తిచేస్తాం: మంత్రి ఉత్తమ్ కౌకుంట్ల(దేవరకద్ర), మే 30: కేఎల్‌ఐ, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్‌తోపాటు పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులను పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ అన్నా రు. శనివారం మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండలం అజిలాపూర్ వద్ద రూ. 32.5 కోట్ల చేపట్టనున్న లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు మంత్రి శ్రీహరి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఎమ్మెల్యే జీఎంఆర్, కలెక్టర్ కుష్బూగుప్తాతో కలిసి శంకుస్థాపన చేశారు. 8మాజీ మావోయిస్టులు సీపీఐలో చేరాలి: కూనంనేనిహైదరాబాద్, మే 30 (నమస్తే తెలంగాణ) : జన జీవన స్రవంతిలో కలిసిన మాజీ మావోయిస్టులు సీపీఐలో చేరాలని పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. శనివారం మాజీ మావోయిస్టులు దేవ్‌జీ(తిప్పిరి తిరుపతి), మల్లా రాజిరెడ్డి(సంగ్రామ్), పుల్లూరి ప్రసాద్(చంద్రన్న) సీపీఐ కార్యాలయంలో రాష్ట్ర నాయకత్వాన్ని మర్యాదపూర్వకంగా కలిశారు.

# కాంగ్రెస్ వచ్చాక ఇండ్లు కూల్చుడు తప్ప.. కట్టుడు లేదు..

మొదటి పేజీ తరువాయి

ఈ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. కంటోన్మెంట్ దివంగత ఎమ్మెల్యేలు సాయన్న, లాస్య నందిత చిత్రపటాలకు నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో లక్ష డబుల్ బెడ్రూం ఇండ్లను కట్టినమని తెలిపారు. కాంగ్రెస్ వచ్చాక ఇండ్లు కూల్చుడు తప్ప.. కట్టుడు లేదని విమర్శించారు. ఇదే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశానని తెలిపారు. కేసీఆర్ హయాంలో లక్ష బెడ్రూం ఇండ్లు కట్టినం.. మీరు ఒక్క ఇల్లు అయినా కట్టిండ్రా అని నిలదీసినా అని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ కట్టిన వాటికంటే రెండింతలు కట్టకుంటే పోటీ చేయనని పొంగులేటి అంటున్నాడని తెలిపారు. ముందు ఆరు వేల ఇండ్లు కట్టిస్తానని చెప్పిన పొంగులేటి కనీసం ఆరు ఇండ్లయినా చూపించాలని డిమాండ్ చేశారు. హైడ్రా పేరుతో ఎంతమంది ఇళ్లను కూల్చారని ప్రశ్నించారు. జీవో నెం. 58, 59 కింద కేసీఆర్ రెండున్నర లక్షల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చారని తెలిపారు. ఇన్ని నెలల పాలనలో ఒక్క పట్టా అయినా ఇచ్చినవా.. ఒక్క ఇల్లు కట్టినవా.. ఒక్క ఇటుక పేర్చినవా అని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. మనం కట్టించిన ఫ్లైఓవర్లు, ఇళ్లను ప్రారంభించేందుకు జేబులో కత్తెర పెట్టుకుని తిరుగుతున్నాడని ఎద్దేవా చేశారు. వంద రోజుల్లోనే ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి మోసం చేశారని కేటీఆర్ మండిపడ్డారు. ఎంత వస్తాదైనా మూడు నెలల్లో పిల్లలను పుట్టిస్తారా అని రేవంత్ రెడ్డి అంటున్నాడని తెలిపారు. 30 నెలలైనా ఒక్క పథకం పుట్టించకపోయిన రేవంత్ రెడ్డిని ఏమనాలని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో వాగ్దానాలతో వరద పారిస్తే.. ఇప్పుడు హామీల బురద కనిపిస్తుందని ఎద్దేవా చేశారు.

# పుచ్చల నాగేశ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన న్యాయ సేవా ప్రజా చైతన్య సమితి హుజురాబాద్ డివిజన్ మెంబర్ మిట్టపల్లి సురేందర్

**హుజురాబాద్, మే 31(నేషనలిస్ట్ వాయిస్)**



న్యాయ సేవా ప్రజా చైతన్య సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి, ప్రముఖ ఉద్యమకర్త పుచ్చల నాగేశ్ జన్మదినాన్ని పురస్కరించుకుని సంస్థ హుజురాబాద్ డివిజన్ మెంబర్ మిట్టపల్లి సురేందర్ ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మిట్టపల్లి సురేందర్ మాట్లాడుతూ, న్యాయ సేవా ప్రజా చైతన్య సమితి రాష్ట్ర కమిటీలో కీలక పాత్ర పోషిస్తున్న పుచ్చల నాగేశ్ సమాజంలో ఎందరో యువకులకు మార్గదర్శకుడిగా నిలుస్తున్నారని కొనియాడారు. సమాజంలో నిరంతరం ప్రజా చైతన్యం కోసం శ్రమిస్తూ, ప్రజలకు అవసరమైన న్యాయ సలహాలు, సూచనలు అందించడంలో ఆయన ఎల్లప్పుడూ ముందుంటున్నారని మిట్టపల్లి సురేందర్ పేర్కొన్నారు. ముఖ్యంగా సామాన్య ప్రజలకు ఉపయోగపడే సమాచార హక్కు చట్టం పై నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తూ, ఎందరో సామాన్యులకు చట్టాలపై అవగాహన కల్పించారని గుర్తుచేశారు. సామాన్యులకు అండగా నిలబడుతూ, నిరంతరం ప్రజాసేవలోనే గడుపుతున్న చైతన్య శీలి పుచ్చల నాగేశ్ సేవలను ఆయన ప్రశంసించారు.

# విశాఖ రైల్వే జోన్ రేపటి నుంచే...

మొదటి పేజీ తరువాయి

విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ రేపు (జూన్ 1న) అధికారికంగా ప్రారంభం కానుండటంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఇది చారిత్రాత్మక మైలురాయి అని, దశాబ్దాల కల నెరవేరుతోందని ఆయన అన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. నూతన రైల్వే జోన్‌తో ఉత్తరాంధ్ర రవాణా ముఖచిత్రం సమూలంగా మారిపోతుందని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. దీనివల్ల కొత్త ఉపాధి అవకాశాలు సృష్టించబడటంతో పాటు పారిశ్రామిక వృద్ధికి కూడా బాటలు పడతాయని తెలిపారు. రాష్ట్రాన్ని ఒక లాజిస్టిక్స్ హబ్‌గా మార్చే ప్రభుత్వ లక్ష్యానికి ఈ పరిణామం ఎంతో దోహదపడుతుందని వివరించారు. ఏపీ ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు రాష్ట్ర ప్రజల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చంద్రబాబు తన ప్రకటనలో పేర్కొన్నారు. కొత్త రైల్వే జోన్ ఏర్పాటుతో ఈ ప్రాంత అభివృద్ధి వేగవంతం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

# ఆ విషయం చిట్‌చాట్‌లో చెప్పడం కాదు...

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలో కొత్తగా రైతు డిస్కం ఏర్పాటు చేయడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని కవిత ఆరోపించారు. ఈ పేరుతో మిగిలిన రెండు డిస్కంలను ప్రైవేటుపరం చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఈ కుట్రను అడ్డుకోవడానికి అవసరమైతే సుప్రీంకోర్టు వరకు వెళతామని హెచ్చరించారు. అదేవిధంగా, కేంద్రం తీసుకొచ్చిన కొత్త సోలార్ జీవో కేవలం బడా కార్పొరేట్ సంస్థలకే మేలు చేస్తుందని ఆమె విమర్శించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టును దసరా నాటికి ప్రతిపాదించకపోతే, తాను పాదయాత్ర చేపడతానని కవిత హెచ్చరించారు. ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో 18 రోజుల పసికందు చేయి కోల్పోయిన ఘటనపై కవిత తీవ్రంగా స్పందించారు. ఇది చాలా దారుణమని, దీనికి ముఖ్యమంత్రి, జిల్లా మంత్రులే బాధ్యత వహించాలన్నారు. ఆ చిన్నారి పేరిట ప్రభుత్వం రూ. 25 లక్షలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలని డిమాండ్ చేశారు.

# శృంగేరి మఠం శారదా నగర్ లో భక్తి శ్రద్ధలతో చండీ హోమం పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు

**శంషాబాద్. మే 31.(నేషనలిస్ట్ వాయిస్)**

పౌర్ణమి రోజున ఊట్ పల్లి శృంగేరి శంకరమఠం శారద నగర్ లోని శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో ఆదివారం చండీ హోమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ మేనేజర్ సోమయాజుల శ్రీనివాస్ శర్మ పర్యవేక్షణలో ఆలయ ప్రధాన పూజారి భరద్వాజ్ బృందం ఆధ్వర్యంలో చండీ హోమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు . గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ పరిధిలోని కొత్వాల్ గూడ డివిజన్ లోని ఊట్పల్లి గ్రామంలో ఉన్న శ్రీ శృంగేరి శంకరమఠం శారదానగర్ లో ఆదివారం చండీ హోమాన్ని శాస్త్రోక్తంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కాళీమాత, శ్రీ లక్ష్మీ మాత, శ్రీ సరస్వతీ మాత అనుగ్రహం కోసం చండీ హోమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హోమంలో పాల్గొన్న భక్తులకు వేద పండితులు ఆశీర్వచనాలు అందజేశారు. భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ చేశారు . శ్రీ శ్రీంగేరి జగద్గురువుల అనుజ్ఞతో చండీ హోమాన్ని నిర్వహించినట్లు సోమయాజుల శ్రీనివాస శర్మ తెలిపారు. పవిత్రమైన పౌర్ణమి రోజున నిర్వహించిన చండీయాగం లో శారదానగర్, మధురానగర్, రాళ్లగూడ, ఊట్పల్లి, తొండుపల్లి ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పరమశివుడి అనుగ్రహంతో తమ కోరికలు తీరుతాయని తెలిపారు.



# సామాజిక సేవలో ముందంజ

## -నవ లిమిటెడ్ కు దక్కిన "హైదరాబాద్ మేనేజ్మెంట్ అసోసియేషన్ సి ఎస్ ఆర్ అవార్డు"

## -ఆనందంలో ఉద్యోగులు కార్మికులు సిబ్బంది

**భద్రాద్రి కొత్తగూడెం, మే31(నేషనలిస్ట్ వాయిస్):**

ఈనెల 30వ తేదీన హైదరాబాద్ లో ఐటీసీ కాకతీయ వేదికగా జరిగిన "హైదరాబాద్ మేనేజ్మెంట్ 2025-26 సిఎస్ఆర్ అవార్డును" ముఖ్యఅతిథి త్రిపుర గవర్నర్ ఎన్.ఇంద్రసేనారెడ్డి, గౌరవ అతిథి జడ్జ్ హై కోర్ట్ ఆఫ్ తెలంగాణ ఎస్.నంద చేతులమీదుగా "నవ లిమిటెడ్" ప్రతినిధులు కంపెనీ సెక్రెటరీ వైస్ ప్రెసిడెంట్ వి.ఎస్.ఎన్.రాజు, సి ఎస్ ఆర్ మేనేజర్ సిహెచ్.శ్రీనివాసరావు, సోషల్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఎం.శ్రీనివాసరావు అందుకున్నారు. నవ లిమిటెడ్ సామాజిక సేవలో భాగంగా నిర్వహిస్తున్న ఆరోగ్యం విద్య జీవనోపాదులు ఇతర కార్యక్రమాల ద్వారా అభివృద్ధికి 'నవ లిమిటెడ్' చేస్తున్న కృషిని గుర్తించి ఈ అవార్డు దక్కిందని వైస్ ప్రెసిడెంట్ యూనిట్ హెడ్, తెలంగాణ ఆపరేషన్, రేర్ అడ్మిరల్ ఎల్వి శరత్ బాబు(వి) తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం.ఎ ప్రెసిడెంట్ ఎ.దేవేందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ఎమ్.శరత్ చంద్ర, సెక్రెటరీ శ్రీనివాసు దేవన్, ట్రెజరర్ సి.రమేష్ లక్ష్మణ్, జాయింట్ సెక్రెటరీ ఎస్.నందన తదితరులు పాల్గొన్నారు.



# వరి ధాన్యం ప్రక్రియ నిబంధనల ప్రకారం చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్







**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 31 (నేషనలిస్ట్ వాయిస్):**

రైతు సంక్షేమంలో ప్రభుత్వం చేపట్టిన కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు, నిల్వ, రవాణా ప్రక్రియలను నిబంధనల ప్రకారం సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. ఆదివారం జిల్లాలోని చెన్నూరు మండలం ఒతుకులపల్లి, ఆస్నాద్, సోమనపల్లి లలో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, చెన్నూరు మండల కేంద్రంలోని గోదామును మండల తహశీల్దార్ మల్లికార్జున్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని, కొనుగోలు ప్రక్రియను ఎలాంటి అవాంతరాలు లేకుండా పారదర్శకంగా, వేగంగా నిర్వహించాలని తెలిపారు. ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు త్రాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు గోనె సంచులు, టార్పాలిన్ కవర్లు, తూకం యంత్రాలు, ప్యాడీ క్లీనర్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యాన్ని గోదాములలో నిల్వ చేయాలని తెలిపారు. ధాన్యం నిల్వ, తరలింపులో ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ప్రభుత్వం నిర్దేశిత సమయానికి అనుగుణంగా ధాన్యం ప్రక్రియను వేగవంతం చేయాలని, లక్ష్యాలను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా ఉత్తమ ఉద్యోగుల ఎంపిక

**మందమర్రి, మే 31 (నేషనలిస్ట్ వాయిస్):**





తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఏరియా నుండి ఉత్తమ ఉద్యోగులను ఎన్నుకోవడం జరిగిందని సింగరేణి ఏరియా యాజమాన్యం ఆదివారం ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడు కలను జూన్ 2న ఏరియాలో ఘనంగా వేడుకలు నిర్వహించడం జరుగు తుందని, ఈ సందర్భంగా సింగరేణి అభివృద్ధిలో, ఉత్పత్తి సాధనలో ప్రతిభ కనబరిచిన ఉత్తమ ఉద్యోగులను సన్మానించనున్నట్లు తెలిపారు. ఈఏడాది ఏరియా నుండి ఇద్దరు ప్రతిభావంతులైన ఉద్యోగులు ఉత్తమ పురస్కారాలకు ఎంపికయ్యారన్నారు. కార్పొరేట్ స్థాయి ప్రథమ ఉత్తమ ఉద్యోగిగా ఏరియాలోని కేకే ఓసిపి లో ఈ అండ్ ఎం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న డి సంతోష్ కుమార్ ఎంపికయ్యారు. సింగరేణి సంస్థకు అందించిన విశేష సేవలకు గాను ఆయనకు ఈ ఘన సన్మానం దక్కుతుందని తెలిపారు. అదేవిధంగా ఏరియా స్థాయి ద్వితీయ ఉత్తమ ఉద్యోగిగా ఏరియాలోని కాసీపేట 2 గనిలో ఎస్డిఎల్, ఎల్హెచ్డి ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న బి రాజ్ కుమార్ ఎంపికైయ్యారు. గనిలో రాజ్ కుమార్ చూపిన ప్రభుత్వ ప్రతిభ, నిబద్ధతను గుర్తిస్తూ, ఆయనకు అవార్డు అందజేయునున్నారు. జూన్ 2న జరిగే రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఏరియా ఉన్నతాధికారుల సమక్షంలో వీరికి పురస్కారాలు అందజేసి, ఘనంగా సన్మానించనున్నారని తెలిపారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలకు తోటి ఉద్యోగులు, అధికారులు, కుటుంబ సభ్యులు అభినందనలు తెలియజేశారు.

# సింగరేణి పరిరక్షణకై బిఎంఎస్ నిరంతర పోరాటం

## -కార్మిక సమస్యల పరిష్కారానికి కృషి -ద్వైవార్షిక మహాసభలను విజయవంతం చేయండి

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 31 (నేషనలిస్ట్ వాయిస్):**





సింగరేణి పరిశ్రమ పరిరక్షణ, కార్మిక హక్కుల సంరక్షణ కోసం బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ నిరంతరం పోరాడుతుందని, బిఎంఎస్ అనుబంధ అఖిల భారతీయ ఖదన్ మజ్దూర్ సంఘ్ జాతీయ కార్యవర్గ సభ్యుడు మంద రమాకాంత్, సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య లు తెలిపారు. సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) శ్రీరాంపూర్, మందమర్రి ఏరియాల జనరల్ బాడీ సమావేశం ఆదివారం జిల్లాలోని నస్పూర్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి పర్యవేక్షకులుగా ఏబికే ఎంఎస్ జాతీయ కార్యవర్గ సభ్యుడు మంద రమాకాంత్, ముఖ్య అతిథిగా సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య లు హాజరయ్యారు. ఈ సందర్భంగా రమాకాంత్, సత్తయ్య లు మాట్లాడుతూ, కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. జూన్ 7న భూపాలపల్లిలో జరగనున్న 29వ ద్వైవార్షిక మహాసభలను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. కోల్ ఇండియా తరహాలో సింగరేణి కార్మికులకు అలవెన్సులపై ఆదాయపు పన్ను రీయింబర్స్ మెంట్ చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి సింగరేణి సంస్థకు రావాల్సిన విద్యుత్ బొగ్గు బకాయిలను వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. బొగ్గు గని కార్మికుల 12వ వేజ్ బోర్డు అమలుకు బీఎంఎస్ ప్రత్యేక కృషి చేస్తోందని, జూలై 1 నుంచి కొత్త వేజ్ బోర్డు అమల్లోకి రానున్న నేపథ్యంలో కోల్ ఇండియా యాజమాన్యం వెంటనే జేబిసిసిఐ కమిటీ ఏర్పాటుకు నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థలో రాజకీయ జోక్యాన్ని నిర్మూలించేందుకు మహా సభల్లో కార్యాచరణ రూపొంది స్తామని, కొత్త బొగ్గు గనుల ప్రారం భానికి ప్రణాళిక సిద్ధం చేస్తామని తెలిపారు. గతంలో అమలులో ఉన్న కార్పొరేట్ మెడికల్ బోర్డును యథా విధిగా కొనసాగిం చాలని కోరారు. అనంతరం బిఎంఎస్ యూనియన్ 2026-28 కాలానికి శ్రీరాంపూర్, మందమర్రి ఏరియాల నూతన కమిటీని సభ్యుల సమక్షంలో ప్రకటించారు. మందమర్రి ఏరియా ఉపాధ్యక్షుడిగా గుర్రం ప్రదీప్ కుమార్, కార్యదర్శిగా చెట్టి వీరన్న, కోశాధి కారిగా కిషన్ లు ఎన్ని కయ్యారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలి పారు. ఈ కార్యక్రమంలో యూని యన్ ప్రధాన కార్యదర్శి యతిపతి సారంగ పాణి, కేంద్ర ఉపాధ్యక్షులు కారంపూడి శ్రీనివాస రాజు, నాయ కులు ఐలవేణి శ్రీనివాస్, మంద రజినీ కాంత్, కాశెట్టి నాగేశ్వరరావు, సీహెచ్ శ్రీనివాస్, మంద కిషోర్, జి అనిల్ కుమార్, యూనియన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీరయ్య, కామరాది కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు

**మందమర్రి, మే 31 (నేషనలిస్ట్ వాయిస్):**

మండలంలోని ఎర్రగుంటపల్లి గ్రామంలో గ్రామ ఆచారంలో భాగంగా నిర్వహిస్తున్న బీరయ్య - కామరాది కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు హాజరై, కార్యక్రమంలో పాలుపంచుకుంటూ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, ఘన స్వాగతం పలికారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు మాట్లాడుతూ, ఎర్రగుంటపల్లి గ్రామ అభివృద్ధికి తాను ఎల్లవేళల కృషి చేస్తానని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గ ప్రజలు, నియోజకవర్గ శ్రేయోభిలాషుల ప్రోత్సాహం వలన తాను మహోన్నతమైన స్థాయిలో ఉన్నానని, ప్రజలందరి సేవకై ఎల్లవేళల కృషి చేస్తానన్నారు. ఈ ప్రాంత, పరిసర ప్రాంతాల ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమం నిర్వాహకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ఆవిర్భావం వేడుకల్లో సొంతింటి కల, బకాయిల చెల్లింపుపై ప్రకటన చేయాలి

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 31 (నేషనలిస్ట్ వాయిస్):**




సింగరేణి సంస్థ లాభాల నుండి డివిడెంట్ తీసుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి దినోత్సవం కన్నా ఎక్కువగా నిధులు కేటాయించుకొని, జూన్ 2న నిర్వహించుకుంటున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో సింగరేణి కార్మికుల సొంతింటి కల, సింగరేణికి రావాల్సిన బకాయిల చెల్లింపుపై ప్రకటన చేసి, తీపి కబురు అందించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి అల్లి రాజేందర్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లాలోని సింగరేణి శ్రీరాంపూర్ లో గల యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో రాజేందర్ మాట్లాడుతూ, గత నెలలో సమస్యలు పరిష్కారం కాకుంటే అన్ని సంఘాలను కలుపుకొని పోరాడుతామని చెప్పిన సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి నాయకులు యాజమాన్యం నుండి పిలుపు రాగానే మాట మార్చారని, మళ్ళీ సమ్మె పేరుతో కార్మికులను మభ్యపెట్టొద్దని సూచించారు. పోరాటాలు, సమ్మె పేర్లతో ఏఐటియుసి నాయకులు కార్మికులను మభ్యపెడుతూ తమ పబ్బం గడుపుకోవద్దన్నారు. కార్మిక సమస్యలపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న గత రెండు సంవత్సరాలుగా పరిష్కారం కానీ సమస్యలు ఒక్క వారం రోజుల్లో ఏ విధంగా పరిష్కారం చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. గత నెలలో యాజమాన్యంతో ఎలాంటి హామీ లభించకపోయిన సమ్మెను వాయిదా ఎందుకు వేశారని, మళ్ళీ ఇప్పుడు సమ్మె పేరుతో మరోసారి ఎందుకు సమ్మె అంటూ మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. మరోవైపు ప్రాతినిధ్య సంఘమైన ఐఎన్టియుసి నాయకులు సొంతింటి కల, పెర్క్స్ పై ఐటి మాఫీ, మెడికల్ ఫిట్ అయిన డిపెండెంట్ లకు అపాయింట్ మెంట్ లెటర్లు, మెడికల్ బోర్డు అమలుపై స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని సోషల్ మీడియాలో పోస్టులు పెట్టుకున్న నేతలు అదే సమస్యలపై గోదావరిఖనిలో సింగరేణి సిఎండి కి వినతిపత్రం ఎందుకు ఇచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. చివరకు వేసవికాలంలో సమయ వేళలు మార్చాల్సి ఉండగా వేసవికాలం ముగిసే సమయంలో సమయ వేళలు మార్చాలని గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు మాట్లాడడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి కస్తూరి చంద్రశేఖర్, నాయకులు తోడే సుధాకర్, మిడివెల్లి శ్రీనివాస్, శ్రీపతి బానేష్ లు పాల్గొన్నారు.

# ప్రజల ఆశీర్వాదంతో మరిన్ని సేవా కార్యక్రమాలు

## కాంగ్రెస్ నేత, యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు బండి సదానందం యాదవ్





**మందమర్రి, మే 31 (నేషనలిస్ట్ వాయిస్):**

పేద ప్రజలకు సేవ చేయడమే తన ముఖ్య ఉద్దేశ్యమని, ప్రజల ఆశీర్వాదంతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు బండి సదానందం యాదవ్ తెలిపారు. పట్టణంలోని పాత బస్టాండ్ లో సదానందం యాదవ్ ఆధ్వర్యంలో స్వర్గీయ కాకా వెంకటస్వామి – కళావతమ్మ జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న చలివేంద్రం, ప్రతి బుధవారం మజ్జిగ పంపిణీ, ప్రతి ఆదివారం పెరుగన్నం పంపిణీ కార్యక్రమం ప్రారంభించి రెండు నెలలు పూర్తయిన సందర్భంగా ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సదానందం యాదవ్ మాట్లాడుతూ, స్వర్గీయ కాకా వెంకటస్వామి – కళావతమ్మ పేర్లతో చేపడుతున్న సేవా కార్యక్రమాలకు ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందని తెలిపారు. ప్రతిరోజు మంచినీటి పంపిణీ, ప్రతి బుధవారం మజ్జిగ పంపిణీ, ప్రతి ఆదివారం పెరుగన్నం పంపిణీ కార్యక్రమం నిరంతంగా నిర్వహిస్తున్నామని, జూన్ నెలాఖరు వరకు ఈ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు. కాకా వెంకటస్వామి – కళావతమ్మ ల సేవాస్ఫూర్తితో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు కొనసాగించడం ఆనందంగా ఉందన్నారు. ప్రజల మధ్య ఉండి, వారి అవసరాలకు తోడ్పడటం కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతమని, సామాజిక బాధ్యతతో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సేవ దళ్ ఆధ్వర్యంలో జాతీయ పతాకావిష్కరణ

**మందమర్రి, మే 31 (నేషనలిస్ట్ వాయిస్):**

పట్టణంలోని పాత బస్టాండ్ లో ఆదివారం అఖిలభారత కాంగ్రెస్ సేవాదళ్ పట్టణ అధ్యక్షుడు సోత్కు ఉదయ్ ఆధ్వర్యంలో జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మంద తిరుమల్ రెడ్డి హాజరై, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అఖిలభారత కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ప్రతి నెల చివరి ఆదివారం జాతీయ పతాకం ఆవిష్కరించడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు హఫీజ్, కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, సీనియర్ నాయకులు సోత్కు సుదర్శన్, సేవాదళ్ ఉపాధ్యక్షుడు ఆలం శంకర్, కార్యదర్శి శివకృష్ణ, నాయకులు వనం నర్సయ్య, బుర్ర ఆంజనేయులు, రాచర్ల గణేష్, బేర వేణుగోపాల్, కొక్కుల మధు, చోటేమియా, ఎర్ర రాజు, ఎండి షరీఫ్, మంకు రమేష్, వడ్లకొండ రంజిత్ గౌడ్, రామ్ రాజేష్, పానుగంటి లక్ష్మణ్, పట్టణ సోషల్ మీడియా ఇంచార్జ్ మూడారపు శేఖర్, యువజన నాయకులు మాయ తిరుపతి, రాయబారపు కిరణ్, ఓరుగంటి సురేందర్, వడ్లూరి సునీల్, కిరణ్, సతీష్, శ్రావణ్, రిత్విక్ లు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర సాధనలో జర్నలిస్టుల పాత్ర మరువలేనిది

-టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) అధ్యక్ష కార్యదర్శులు కల్లోజి శ్రీనివాసరావు, ఎండి షఫీ

-జర్నలిస్టుల సంక్షేమం కొరకు అల్లం నారాయణ సేవలు అభినందనీయం

-టెంజు అధ్యక్షులు వట్టి కొండ రవి

-ఘనంగా రజతోత్సవ ముగింపు వేడుకలు

-బస్టాండ్ చౌరస్తా వద్ద అమరవీరులకు నివాళులు



**భద్రాద్రి కొత్తగూడెం,మే31(నేషనలిస్ట్ వాయిస్):**

తెలంగాణ రాష్ట్ర సాధనలో జర్నలిస్టుల పాత్ర మరువలేనిదని టీయూ డబ్ల్యూజే (టీజేఎఫ్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కల్లోజి శ్రీనివాసరావు, టెంజు అధ్యక్షులు వట్టి కొండ రవిలు అన్నారు. టీజేఎఫ్ సంగం ఏర్పడి 25 సంవత్సరాల పూర్తయిన సందర్భంగా రజోత్సవ ముగింపు కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా బస్టాండ్ చౌరస్తాలో ఉన్న అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించడం జరిగింది. కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో టీజేఎఫ్ నాయకులు కల్లోజి శ్రీనివాసరావు వట్టి కొండ రవి, జిల్లా కార్యదర్శి ఎండి షఫీలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కొరకు అల్లం నారాయణ టీజేఎఫ్ సంఘాన్ని స్థాపించి రాష్ట్ర సాధనలో జర్నలిస్టులందరిని భాగ స్వాములను చేయడం జరిగిం దన్నారు. సంఘం వ్యవస్థాపకుడు, మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్గా ఉన్న అల్లం నారాయణ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సంక్షేమం కొరకు ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసుకున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కాగితపు వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, కృష్ణంరాజు, కృష్ణారావు, దుర్గ, పాపారావు, వీరు నాయక్, తారక్, అశోక్, శ్యామ్, రాందాస్, ఫయుం, నరేష్, కంచు శ్రీను, రామకృష్ణ, ధర్మ, కాకటి బాబు, క్రాంతి, యోహాన్, రత్నాకర్, రమణ, రామారావు, హుస్సేన్, రవీందర్, నరసింహారావు, సురేష్, మొగిలి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# సమాచార అదనపు సంచాలకులు జగన్ కు ఘన స్వాగతం

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 31 (నేషనలిస్ట్ వాయిస్):**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో ఆదివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణానికి చేరుకున్న సమాచార పౌర సంబంధాల శాఖ అదనపు సంచాలకులు జగన్ కు డిపిఆర్ఓ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అదనపు సంచాలకులు జగన్ కు డిపిఆర్ఓ కృష్ణమూర్తి, పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇరువురూ పలు విషయాలపై చర్చించుకున్నారు.




# జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర మంత్రి

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 31 (నేషనలిస్ట్ వాయిస్):**

జూన్ 1న ఆసిఫాబాద్ జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఆదివారం రాత్రి రాష్ట్ర ఆబ్కారీ – మద్య నిషేధ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు జిల్లాలోని నస్పూర్ మండలం సిసిసి లోని సింగరేణి అతిథి గృహానికి చేరుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డిసిపి ఎ భాస్కర్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, ఏసీపీ ప్రకాష్, అధికారులతో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలు అందజేశారు.





# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన సర్పంచ్ కుమ్మరి శేఖర్

**పిట్లం నేషనలిస్ట్ వాయిస్ రిపోర్టర్ మే 31**

పిట్లం కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశం చేసిన సర్పంచ్ కుమ్మరి శేఖర్ మాట్లాడుతూ ప్రతి పేదవాడి కళ నెరవేర్చడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు ప్రతి పేదవాళ్ల వారి కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అర్హులైన ప్రతి ఒక్కరు ఈ యొక్క పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిట్లం గ్రామ సర్పంచ్ కుమ్మరి శేఖర్ అభిప్రాయపడ్డారు ఈ యొక్క కార్యక్రమంలో సర్పంచ్ కుమ్మరి శేఖర్ ఉప సర్పంచ్ అవేజ్ బేగ్ మరియు పిట్లం మండల ఎస్సీ సెల్ బుర్రెమ్ బాలరాజ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# తండా గర్వించేలా అగ్నివీర్ గా గిరిజన యువకుడు

**కుల్కచర్ల : నేషనలిస్ట్ వాయిస్ : జూన్ : 1**

కుల్కచర్ల మండల పరిధిలోగల చెరువు ముందలి తండా (ఏ) కు చెందిన జరప్లా రాహుల్ అగ్నివీర్ గా ఎంపికై తండా గర్వించేలా కీర్తి ప్రతిష్టలను తెచ్చి పెట్టారని సర్పంచ్ రవీంద్ర నాయక్ అన్నారు. తండాకు చెందిన జరప్లా పద్మమ్మ భర్త మోతిలాల్ కుమారుడైన రాహుల్ నిరుపేద కుటుంబంలో పుట్టినప్పటికీ చిన్నతనము నుండి పట్టుదల తో చదివి దేశ సైన్యంలో చేరి సేవ చేయాలనే ఆలోచనతో కఠోర సాధన చేసి పరీక్షను రాశారు. శనివారం తాజా గా విడుదలైన ఆర్మీ నియామక పరీక్ష ఫలితాలలో రాహుల్ తన ప్రతిభను కనబరిచి సత్తా చాటి అగ్ని వీర్ గా ఎంపికైనందువలన తండా ప్రజలు హర్షం వ్యక్తం చేశారని సర్పంచ్ రవీంద్ర నాయక్ తెలిపారు.



# రాజక సంఘం ఆధ్వర్యంలో మడేలయ్యకు ప్రత్యేక పూజలు

**కుల్కచర్ల : నేషనలిస్ట్ వాయిస్ : జూన్ : 1**

ప్రతి సంవత్సరం తెలంగాణ మరియు ఇతర తెలుగు రాష్ట్రాల్లో రజక సంఘాల ఆధ్వర్యంలో మడేలయ్య పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. ఆదివారం ఈ పండుగ సందర్భంగా కులకచర్ల మండల కేంద్రం లో మడేలయ్య ప్రత్యేక పూజ కార్యక్రమం లో రజక సంఘం సభ్యులు పూజలు నిర్వహించడం జరిగింది ఈ పూజ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వార్డ్ నెంబర్ మోత్కూరు వెంకటేష్, మండల అధ్యక్షులు టి రాములు, గ్రామ అధ్యక్షులు లక్ష్మయ్య, కృష్ణయ్య, వెంకటయ్య, భీమయ్య, గోపాల్,కృష్ణయ్య, మహేష్, గోపి,రాజు, మహిళలు బచ్చమ్మ, బాలమణి,విజయ, చందన, పద్మ,శ్వేత, శ్రావణి, రాధిక, చిన్నారులు పాల్గొనడం జరిగింది.





# జిల్లా డిసిసి అధ్యక్షులు చింతల సాయి రెడ్డి నీ పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**పిట్లం నేషనలిస్ట్ వాయిస్ రిపోర్టర్ మే 31**

పిట్లం కామారెడ్డి జిల్లా పిట్లం మండలం చిన్న కోడప్పగల్ గ్రామంలో కామారెడ్డి జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు చింతల సాయి రెడ్డి తల్లి పరమపదించారు వారికి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామ్ రెడ్డి అడ్వకేట్ మరియు ఎన్నారై భాస్కర్ రెడ్డి నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పండరి ఏఎంసి డైరెక్టర్ తదితరులు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు



# హెల్త్ స్కీం కాదు స్కాం : తపస్

**చేగుంట మే 31 ( నేషనలిస్ట్ వాయిస్ రిపోర్టర్ )**

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల కోసం ప్రవేశపెట్టిన హెల్తి స్కీం అమలుపై తపస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చల్లా లక్ష్మణ్, జిల్లా అధ్యక్షుడు జిడ్డి ఎల్లం, జిల్లా ప్రధాన కార్యదర్శి జాల సిద్ధు విమర్శలు చేశారు, విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హెల్త్ కార్డులకు సంబంధించి స్పష్టమైన నియమం నిబంధన లేకుండానే వేతనాలు ల నుంచి కోతలు విధించారని ఆరోపించారు ఇది స్కీం కాకుండా స్కాం లా కనిపిస్తుందని వాక్యానించారు



# కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలకు నిరసనగా ధర్నా

**పరిగి 31మే (నేషనలిస్ట్ వాయిస్) జిల్లా ప్రతినిధి**

ఆదివారం రోజున వికారాబాద్ జిల్లా పరిగి లో పాత్లావత్ గట్ట్యా నాయక్ బహుజన్ ముక్తి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో బిఎంపీ జాతీయ అధ్యక్షులు దాస్ రాంనాయక్,భారత్ ముక్తి మోర్చా జాతీయ అధ్యక్షులు ములనివాసి నాయక్ వామన్ మేశ్రం గారి పిలుపు మేరకు దేశవ్యాప్తంగా దే దక్క బండ్లు తోపుడు కార్యక్రమం పరిగి బస్టాండ్ దగ్గర పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను నిత్యవసర సరకుల రేట్లు వెంటనే తగ్గించాలని , సామాన్య ప్రజలపై పెద్ద ఎత్తున భారం పడుతున్నదని తక్షణమే డీజిల్ పెట్రోల్ ధరలను తగ్గించాలని అన్నారు, ఈధర్నా కార్యక్రమంకు సామజిక ప్రజా సంఘాలు, వివిధ పార్టీలు, తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక బిఆర్ఎస్ పార్టీ, మద్దతు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో బీఎంపీ పార్టీ వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు నేనావత్ హరి నాయక్, తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామన్న మాదిగ, బిఆర్ఎస్ పరిగి నియోజకవర్గ యువనాయకులు మంచన్ పల్లి ఆనంద్, ఎల్ హెచ్ పి ఎస్ కార్యదర్శి భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్ నాయక్, బీఎంపీ పార్టీ దోమ మండల కార్యదర్శి మూడవత్ రవీందర్, ఆటో యూనియన్ నాయకులు శ్రీనివాస్, అమర్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.





# ఆరోగ్య పథకం కోతలను రద్దు చేయాలి– టీఎస్ యుటిఎఫ్

**గండీడ్ ( నేషనలిస్ట్ వాయిస్ రిపోర్టర్ ) మే 31**



గండీడ్ మండలం మహబూబ్ నగర్ జిల్లా ఉద్యోగుల ఆరోగ్య పథకం విధివిధానాలు ఖరారు కాలేదు. హాస్పిటల్స్ తో ఒప్పందం కుదిరింది లేదు. ప్యాకేజి రేట్లు నిర్ణయించలేదు. డిజిటల్ హెల్త్ కార్డులు ఇవ్వనేలేదు. ఈహెచ్ఎస్ చందా 1.5% మినహాయింపు పై జిఒ ఇవ్వలేదు. కానీ ఆర్థిక శాఖ అత్యుత్సాహంతో ఈహెచ్ఎస్ చందా పేరిట ఉద్యోగుల మే నెల వేతనాల్లో 1.5% కోత విధించటాన్ని టిఎస్ యుటిఎఫ్ గండీడ్ మండల శాఖ అధ్యక్షులు గంట శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి పగిడ్యాల్ బోరు కృష్ణయ్య తీవ్రంగా ఖండించారు.దవిధివిధానాల గురించి అడిగితే ఆరోగ్య శాఖ ఇస్తుందని సమాధానం చెప్పిన ఆర్థిక శాఖ అధికారులు, ఆ విధివిధానాలు లేకుండానే వేతనాల్లో కోత ఎలా పెడతారని ప్రశ్నించారు. ఉద్యోగులు, పెన్షనర్ల కుటుంబ సభ్యుల వివరాలు ఐఎఫ్ఎంఐఎస్ సైట్ లో ఈరోజు వరకు నమోదు చేయాలని గడువు విధించి, నిన్నటిదాకా వెబ్ సైట్ లో మార్పులు చేస్తూనే ఉన్నారు. వివరాలు పూర్తిగా తీసుకోనే లేదు. పాత నిబంధనల ప్రకారం భార్యాభర్తలు ఉద్యోగులైతే ఒక్కరే చందా చెల్లించాలి. ఇప్పుడు ఇద్దరి నుంచి మినహాయించారు. ఆధారిత కుటుంబ సభ్యులపై స్పష్టత రానే లేదు.నిజానికి ఉద్యోగుల, పెన్షనర్ల ఆరోగ్య సంరక్షణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే. కానీ కార్పొరేట్ హాస్పిటల్స్ లో వైద్యం ఖరీదైన సమయంలో ఉద్యోగులు కూడా కొంత భరించాలని ప్రభుత్వం కోరినప్పుడు సంఘాలు అంగీకరించాయి. అయినా వేతనంలో 1.5% కోత నిర్ణయం పట్ల ఉద్యోగులు, పెన్షనర్లు తీవ్రమైన అసంతృప్తితో ఉన్నారు. వారిలో ఉన్న సందేహాలను తొలగించి ఆరోగ్య పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాల్సిన సమయంలో....అందుకు తగిన చర్యలు తీసుకోకుండా ఇంత హడావుడిగా వేతనాల్లో కోత విధించడం ఉద్యోగుల్లో పలు అనుమానాలకు తావిస్తున్నది. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మరియు ఆర్థిక మంత్రి వెంటనే జోక్యం చేసుకొని వేతనాల్లో కోతలు నిలివేయాలని డిమాండ్ చేశారు. ఆర్థిక శాఖ తీసుకున్న ఏకపక్ష నియంతృత్వ నిర్ణయాల ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం అభాసుపాలవుతుందని వారు హెచ్చరించారు.

# దత్తు కుమారుడిని ఆశీర్వదించిన నియోజకవర్గ యువనాయకులు నల్లమోతు సిద్ధార్థ.

**దామరచర్ల నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి మే 31.**



ప్రతి ఒక్కరి వివాహ జీవితంలో పిల్లలు సహజమని కానీ చిన్ననాటి నుండి సామాజిక స్పృహతో పిల్లల్ని పెంచి సమాజానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని బి ఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు నల్లమోతు సిద్ధార్థ అన్నారు. ఆదివారం దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామ పరిధిలోని సాత్ తండాకు చెందిన రూపావత్ దత్తు కుటుంబంలో ఇటీవల కుమారుడు జన్మించిన సందర్భంగా వారి స్వగృహానికి వెళ్లిన బి ఆర్ ఎస్ పార్టీ మిర్యాలగూడ నియోజకవర్గ యువనాయకులు నల్లమోతు సిద్ధార్థ గారు నవజాత శిశువును ఆశీర్వదించారు. ఈ సందర్భంగా చిన్నారి ఆరోగ్యంగా, ఆయురారోగ్యాలతో ఎదిగి కుటుంబానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే రూపావత్ దత్తు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి, తల్లి--శిశువు క్షేమ సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో దుర్గంపూడి నారాయణరెడ్డి, రమావత్ వినోద్ నాయక్, ఎం.డి. షోయబ్ ఖాన్, వల్లంపట్ల వినోద్ కుమార్, కట్టబోయిన సైదులు స్థానిక బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.


# వై టి పి ఎస్ స్టేజి 2 సిఈ రమేష్ బాబు కి ఘనంగా సన్మానం...

**ప్రతి ఉద్యోగి జీవితంలో పదవి విరమణ సహజం .. టి ఆర్ వి కె ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చారు గుండ్ల రమేష్, రాష్ట్ర అసిస్టెంట్ కార్యదర్శి తిప్పారపు రమేష్.**

**దామరచర్ల నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి మే 31.**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వైటిపిఎస్ సిఈ గా రమేష్ బాబు అనతి కాలంలో మూడు యూనిట్లను సిఓ డీ చేయడం అభినందనీయమని టి ఆర్ వి కె ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చారు గుండా రమేష్ అసిస్టెంట్ కార్యదర్శి తిప్పారపు రమేష్ అన్నారు. చీఫ్ ఇంజనీర్/ కన్స్ట్రక్షన్ / స్టేజ్ 2 గా పనిచేస్తున్న రమేష్ బాబు శనివారం సాయంత్రం దామరచర్ల మండలంలోని వీర్లపాలెం వై.టి.పి.ఎస్ నందు పదవి విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు జెన్కో ఉన్నతాధికారులు వై టి పి ఎస్ ఉన్నతాధికారులు పాల్గొని శ్రీ రమేష్ బాబు ని ఘనంగా సన్మానించారు. అనంతరం ఈ అభినందన సభలో టి ఆర్ వి కె ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల రమేష్ ఆధ్వర్యంలో సంఘం కార్యకర్తలు పాల్గొని శాలువాతో సీఈని సన్మానించారు.ఈ సన్మాన కార్యక్రమంలో చారుగుండ్ల రమేష్ మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి మూడు ఎనిమిది వందల మెగావాట్ల యూనిట్లను సిఓడి చేసి అందరి మన్నలు పొందిన సి ఈ అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసిస్టెంట్ సెక్రటరీ తిప్పారపు రమేష్,జెన్కో అసిస్టెంట్ సెక్రటరీస్ ఎం ప్రేమ్ కుమార్,పి సతీష్ కుమార్, వైటిపిఎస్ రీజినల్ కార్యదర్శి నాదేళ్ల రవికుమార్, రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ధారా ప్రసాద్, ఉపాధ్యక్షులు ఎండి ఖదీర్, మహిళా ప్రతినిధి త్రివేణి తదితరులు పాల్గొన్నారు.




# ఇబ్రహీంపూర్ లో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**పరిగి (నేషనలిస్ట్ వాయిస్, ప్రతినిధి) మే 31**

పరిగి మండలం ఇబ్రహీంపూర్ ఉన్నత పాఠశాల 2008–2009 బ్యాచ్ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఒకరికొకరు సంబంధించిన యోగక్షేమాలు తెలుసుకున్నారు. అనంతరం పూర్వ ఉపాధ్యాయులకు పూర్వ విద్యార్థులు శాలువతో సన్మానించారు. పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని గ్రామ సర్పంచ్ ఆశప్ప, గ్రామ పెద్దలు బాలయ్యలు అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం నర్సింలు గౌడ్, పూర్వ విద్యార్థులు ఏదుల జగన్, దూల కాడి నరేష్, నారాయణ. అమృత, ఫాతిమా, మంజుల, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




# ధర్మారం గ్రామంలో వైభవంగా బోనాల ఉత్సవాలు

**పిట్లం నేషనలిస్ట్ వాయిస్ రిపోర్టర్ మే 31**

పిట్లం కామారెడ్డి జిల్లా పిట్లం మండలం ధర్మారం గ్రామంలో అంగరంగ వైభవంగా బోనాల పండుగ జరుపుకున్న గ్రామస్తులు గ్రామ సర్పంచ్ మారుతి ఆధ్వర్యంలో బోనాల పండుగ జరపడం జరిగింది మహిళలు బోనాలు ఎత్తుకొని గ్రామ దేవతలకు మొక్కులు తీర్చుకున్నారు వాడి వంటలు చల్లగా ఉండాలని దేవతలకు పూజలు చేసి మొక్కులు తీర్చుకొని సుఖ సంతోషాలతో ఉండాలని మొక్కులు బోనాలు తీశారు చిన్న పెద్ద తేడా లేకుండా గ్రామస్తులకు ఈ యొక్క కార్యక్రమంలో సర్పంచ్ మారుతి గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు గ్రామ ప్రజలు గ్రామం పెద్దలు పాల్గొన్నారు



# గురుకుల కళాశాలలో తెలంగాణ టాపర్ గా అస్మా బేగం..

## విద్యార్థిని ఘనంగా సన్మానించిన ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్.

**మిర్యాలగూడ నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి మే 31.**

విద్య పేదరికం కి అడ్డం కాదని బాల్యం నుంచి విద్యను ఇష్టపడింది చదువుకొని అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని కుటుంబానికి సమాజానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. ఆదివారంగురుకుల కళాశాలలో తెలంగాణ టాపర్గా అత్యుత్తమ మార్కులు సాధించిన దామరచర్ల మండలానికి చెందిన అస్మా బేగం తండ్రి ఖాదర్ ని ఎమ్మెల్సీ శంకర్ నాయక్ గారు మర్యాదపూర్వకంగా సన్మానించి అభినందించారు. దామరచర్ల ప్రాంతానికి చెందిన విద్యార్థిని రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరచడం గర్వకారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత ఫలితాలు సాధించడం ద్వారా సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కొమ్ము దాసు పాల్గొని, అస్మా బేగం సాధించిన విజయాన్ని అభినందించారు. ఆమె భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి కుటుంబానికి, ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.



# ఇందిరమ్మ ఇళ్లకు గృహప్రవేశం కు ఆహ్వానం

**పిట్లం నేషనలిస్ట్ వాయిస్ రిపోర్టర్ మే 31**

పిట్లం కామారెడ్డి జిల్లా పిట్లం మండలం కంబాపూర్ గ్రామ సర్పంచ్ సుజాత శ్రావణ్ దేశాయ్ ఆధ్వర్యంలో నేడు అనగా సోమవారం ఉదయం 10 గంటల 30 నిమిషాలకు కంబాపూర్ గ్రామస్తులైన జీవా రెడ్డి విష్ణు రెడ్డి వారి ఇందిరమ్మ ఇండ్లకు గృహప్రవేశం ఉన్నందున ఇట్టి గృహప్రవేశంకు ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు గ్రామ పెద్దలు ప్రజలు హాజరై ఇందిరమ్మ ఇళ్లకు గృహప్రవేశం ఉన్నందున హాజరై విజయవంతం చేయాలని కోరుతూ ఇట్లు గ్రామ సర్పంచ్ సుజాత శ్రావణ్ దేశాయి

# పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి

## బహుజన్ ముక్తి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్యా నాయక్

**పరిగి (నేషనలిస్ట్ వాయిస్, ప్రతినిధి) మే 31**

పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని బహుజన్ ముక్తి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్యా నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం పరిగి బస్టాండు వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను నిత్యవసర సరకుల రేట్లు వెంటనే తగ్గించాలని , సామాన్య ప్రజలపై పెద్ద ఎత్తున భారం పడుతున్నది ధరలు పెంచడం ద్వారా తక్షణమే డీజిల్ పెట్రోల్ ధరలను తగ్గించలని అన్నారు ఈ కార్యక్రమంలో బీఎంపీ పార్టీ వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు నేనావత్ హరి నాయక్, తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామన్న మాదిగ, బి ఆర్ ఎస్ పరిగి నియోజక యువ నాయకులు మంచన్ పల్లి ఆనంద్, ఎల్ హెచ్ పి ఎస్ కార్యదర్శి భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్ నాయక్, బీఎంపీ పార్టీ దోమ మండల కార్యదర్శి మూడవత్ రవీందర్, ఆటో యూనియన్ నాయకులు శ్రీనివాస్, అమర్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.



# పుర ప్రముఖులకు జిల్లా ఆవోప సన్మానం

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

కరీంనగర్ జిల్లా ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (ఆవోప ) అధ్యక్ష , ప్రధాన కార్యదర్శి కొమురవెల్లి వెంకటేశం, ఐత ఈశ్వర్ ప్రసాద్ ల ఆధ్వర్యం లో వివిధ రంగాల్లో ఉన్న పుర ప్రముఖులకు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఆదివారం స్థానిక ప్రైవేటు హోటల్ లో జిల్లా ఆవోప సమావేశంలో నిర్వహించారు. ఇటీవల కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కో ఆప్షన్ మెంబర్ అయిన కన్న కృష్ణ, వాసవి కన్యకా పరమేశ్వరి టెంపుల్ చైర్మన్ చిట్టిమల శ్రీనివాస్, శ్రమశక్తి అవార్డు గ్రహీత కొండూరు శ్రీనివాస్, వాసవి కన్యకా పరమేశ్వరి టెంపుల్ ఉపాధ్యక్షులు గంజి స్వరాజ్ బాబు, తొడుపునురి దశరథం, డిసిసి లీగల్ సెల్ కరీంనగర్ జిల్లా మీడియా కన్వీనర్ కొత్త ప్రకాశ్ లను శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం సన్మాన గ్రహీతలు కన్న కృష్ణ, చిట్టుమల్ల శ్రీనివాస్, కొండూరి శ్రీనివాస్, టి దశరథం, కొత్త ప్రకాశ్ మాట్లాడుతూ నేటి సమాజం లో వైశ్యులందరూ అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని , రాజకీయాలకు అతీతంగా వైశ్యుల కోసం అందరూ సహకరించాలని, దాన ధర్మం లోనే కాకుండా రాజకీయాల్లో కూడా మన సత్తా చాటాలని కోరారు . అనంతరం జమ్మికుంట ఆవోప లతో పాటు పబ్బ అరుణ సన్మాన గ్రహీతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కట్కూరి సుధాకర్, పట్టణ అధ్యక్షుడు నలుమచు సుదర్శన్, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ నాగేశ్వర్ చిత్రపటం పై చెప్పులతో కొట్టిన జనసైనికులు

**తెలంగాణలో జనసేన పార్టీ బలపడుతున్నది కాబట్టే పవన్ కళ్యాణ్ ను టార్గెట్ చేస్తున్నారు.**

**ప్రొఫెసర్ నాగేశ్వర్ వ్యాఖ్యలు వెనక్కి తీసుకున్నట్టు నటించి తొత్తులతో పవన్ కళ్యాణ్ పై దూషణలు చేయించడం సిగ్గుచేటు.**

**తెలంగాణ ద్రోహులందరు ఒక్కటైనా పవన్ కళ్యాణ్ ను ఏమీ చేయలేరు.**

**జనసేన పార్టీ కరీంనగర్ పార్లమెంట్ కో-ఆర్డినేటర్ బేతి మహేందర్ రెడ్డి ఘాటు విమర్శలు.**

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణలో జనసేన పార్టీ రోజు రోజుకు ప్రజల్లో ఆదరణ పెరిగి బలపడుతున్నది కాబట్టే ఓర్చుకోలేని ప్రొఫెసర్ నాగేశ్వర్ మరియు ఆయన తొత్తులు కొంతమంది లెఫ్ట్ పార్టీల సానుభూతిపరులు, అర్బన్ నక్సలైట్లలందరు ఒక్కటై జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పై వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని కరీంనగర్ పార్లమెంట్ కో-ఆర్డినేటర్ బేతి మహేందర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఆదివారం రోజున తెలంగాణ చౌక్ లో కళ్యాణ్ సేన ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న బేతి మహేందర్ రెడ్డి, కందుల రాజీ రెడ్డి లు, జనసైనికులు ప్రొఫెసర్ నాగేశ్వర్ చిత్ర పటం పై చెప్పులతో కొట్టి చిత్రపటాన్ని తగలబెట్టడం జరిగింది. ఈ సందర్భంగా బేతి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పై ప్రొఫెసర్ నాగేశ్వర్ చేసిన వ్యాఖ్యలు వెనక్కు తీసుకున్నట్టు నటించి ఆయన తొత్తులైన అర్బన్ నక్సలైట్లు, లెఫ్ట్ పార్టీల సానుభూతిపరులు, తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని ఉద్యమ ద్రోహులు, సనాతన హైందవ ధర్మ వ్యతిరేకులందరు ప్రణాళిక ప్రకారం పవన్ కళ్యాణ్ పై దుష్ప్రచారం చేయడం, వ్యక్తిగత దూషణలు చేయడం లాంటివి చేస్తున్నారని వాటన్నింటిని తిప్పికొట్టడానికి జనసైనికులు సిద్ధంగా ఉన్నారని, రాబోయే రోజుల్లో ఇలాంటి లెఫ్ట్ భావజాలం గల వ్యక్తులను జనసైనికులు ఉరికించి కొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని బేతి మహేందర్ రెడ్డి హెచ్చరించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసిన ఆయనను ఏమీ చేయలేరని, తెలంగాణలో జనసేన పార్టీ పటిష్టత కోసం పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని, తెలంగాణ ప్రజల మనసులో ఉన్న భావాలనే పార్టీ ఎజెండాగా పార్టీ దూసుకుపోతుందని, అలాగే రాబోయే రోజుల్లో తెలంగాణలో జరిగే అన్ని ఎన్నికల్లో పోటీ చేస్తుందనే విషయాన్ని జీర్ణించుకోలేక ఇలాంటి తప్పుడు ప్రచారాలు, వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారని, వీటన్నింటిని తిప్పి కొట్టేందుకు జనసైనికులు సిద్ధంగా ఉన్నారని జనసేన పార్టీ కరీంనగర్ పార్లమెంట్ కో-ఆర్డినేటర్ బేతి మహేందర్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్, కరీంనగర్ పార్లమెంట్ కో-ఆర్డినేటర్ కందుల రాజీ రెడ్డి, వొద్నల రాజు, కాసా రాజు, పొన్నాల తిరుపతి, కళ్యాణ్ సేన కరీంనగర్ సభ్యులు సామ చరణ్ రెడ్డి, గూడూరి రామ్, యశ్వంత్రావ్, నాయిని రవి వర్మ, రాకేష్,





మల్లయ్య, శ్రీనివాస్ రావు, కళ్ళేపెల్లి,సాత్విక్, హర్ష, శ్రీనివాస్, శివాజీ, సురేష్, ప్రవీణ్, శ్రీధర్, అభిషేక్, హరీష్, సృజన్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హెల్త్ కార్డు ఇవ్వకుండానే జీతం నుంచి ప్రీమియం కట్ చేస్తారా?

**కట్ చేసిన ప్రీమియం వెంటనే ఉద్యోగులకు చెల్లించాలి**

**జక్కోజు వెంకటేశ్వర్లు చైర్మన్, తెలంగాణ ఉద్యోగుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా**

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**



ఉద్యోగులకు హెల్త్ కార్డులు ఇవ్వకుండానే ప్రీమియం కటింగు మే నెలలో చేయడం అత్యంత పాషవిక చర్య అని తెలంగాణ ఉద్యోగుల సంఘం ఉమ్మడి జిల్లా చైర్మన్ జక్కోజు వెంకటేశ్వర్లు, ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ మహమ్మద్ ఫయాజ్ అలీ అన్నారు ప్రభుత్వం జీతం నుంచి మినహాయించిన మొత్తాన్ని వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య కార్డులకు సంబంధించి మార్గదర్శకాలు, ఆసుపత్రుల అంగీకారం మరియు ఎన్ని వ్యాధులకు చికిత్స అందిస్తారో, ఎంత వరకు సీలింగ్ అనే విషయాలపై స్పష్టత లేకుండా ఉద్యోగుల జీతాల నుండి నుండే జీతంలో 1.5 శాతం మినహాయించి జీతాలు చెల్లించడం సమంజసం కాదని ఇట్టి విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. భార్య భర్తలు ఉద్యోగులు అయితే ఇద్దరిలో ఎవరు ఆరోగ్య కార్డులకు దరఖాస్తు చేసుకోవాలో అనే విషయం పై స్పష్టత లేకుండా జీతంలో 1.5 % మినహాయించడం సరైనది కాదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సరైన మార్గదర్శకాలు విడుదల చేస్తు, చికిత్సకు అంగీకారం తెలిపిన ఆసుపత్రుల వివరాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# గడ్డివాము దగ్ధం ఘటనపై స్పందించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**బాధిత రైతుకు పరామర్శ.. నష్టపరిహారం అందేలా కృషి చేస్తానని హామీ**

**జనగామ జిల్లా, మే 31(నేషనలిస్ట్ వాయిస్):**

పాలకుర్తి మండల కేంద్రంలోని గూడూరు గ్రామానికి చెందిన రైతు తోటకూరి నర్సయ్య వ్యవసాయ బావి వద్ద నిల్వ ఉంచిన గడ్డివాము, పశువుల పాగా గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించడంతో పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ఘటనలో సుమారు రూ.1 లక్ష మేర ఆస్తి నష్టం సంభవించినట్లు బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదివారం నేరుగా ఘటనాస్థలానికి చేరుకుని దగ్ధమైన గడ్డివాము, గుడిసెను పరిశీలించారు. అనంతరం బాధిత రైతు తోటకూరి నర్సయ్యను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్ రావు సంబంధిత అధికారులతో మాట్లాడి జరిగిన నష్టాన్ని అంచనా వేయించాలని సూచించారు. అలాగే బాధిత రైతుకు ప్రభుత్వం ద్వారా తగిన నష్టపరిహారం అందేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అగ్ని ప్రమాదంతో రైతుకు తీవ్ర నష్టం వాటిల్లడం బాధాకరమని పేర్కొన్న ఆయన, రైతులకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. కార్యక్రమంలో మండల, గ్రామ స్థాయి ముఖ్య నాయకులు, సోషల్ మీడియా నాయకులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# విజ్ఞాన అభివృద్ధికి గ్రంథాలయాలు చక్కగా ఉపయోగపడతాయి

**తిరువూరు నేషనలిస్ట్ వాయిస్**

విద్యార్థుల, ప్రజల విజ్ఞానాభివృద్ధికి గ్రంథాలయాలు చక్కగా ఉపయోగపడతాయని తిరువూరు ప్రథమ శ్రేణి గ్రంథాలయ నిర్వాహకురాలు కోగంటి పద్మావతి అన్నారు. గ్రంథాలయ వేసవి ఉచిత శిక్షణా శిబిరం కార్యక్రమంలో భాగంగా ఆదివారం నాడు గ్రంథాలయములో విద్యార్థులకు పుస్తక పఠనం, చిత్రలేఖనం, కంప్యూటర్ పరిజ్ఞానం నేర్పించడం అయినది. ఈ కార్యక్రమంలో సిహెచ్ ప్రసన్నకుమార్, కే సుధీర్ కుమార్, మానస తదితరులు పాల్గొన్నారు



# శృంగేరి మఠం శారదా నగర్ లో భక్తి శ్రద్ధలతో చండీ హోమం పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు

**శంషాబాద్. మే 31. నేషనలిస్ట్ వాయిస్.**

పౌర్ణమి రోజున ఊట్ పల్లి శృంగేరి శంకరమఠం శారద నగర్ లోని శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో ఆదివారం చండీ హోమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ మేనేజర్ సోమయాజుల శ్రీనివాస్ శర్మ పర్యవేక్షణలో ఆలయ ప్రధాన పూజారి భరద్వాజ్ బృందం ఆధ్వర్యంలో చండీ హోమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు . గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ పరిధిలోని కొత్వాల్ గూడ డివిజన్ లోని ఊట్పల్లి గ్రామంలో ఉన్న శ్రీ శృంగేరి శంకరమఠం శారదానగర్ లో ఆదివారం చండీ హోమాన్ని శాస్త్రోక్తంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కాళీమాత, శ్రీ లక్ష్మీ మాత, శ్రీ సరస్వతీ మాత అనుగ్రహం కోసం చండీ హోమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హోమంలో పాల్గొన్న భక్తులకు వేద పండితులు ఆశీర్వచనాలు అందజేశారు. భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ చేశారు . శ్రీ శ్రీంగేరి జగద్గురువుల అనుజ్ఞతో చండీ హోమాన్ని నిర్వహించినట్లు సోమయాజుల శ్రీనివాస శర్మ తెలిపారు. పవిత్రమైన పౌర్ణమి రోజున నిర్వహించిన చండీయాగం లో శారదానగర్, మధురానగర్, రాల్లగూడ, ఊట్పల్లి, తొండుపల్లి ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పరమశివుడి అనుగ్రహంతో తమ కోరికలు తీరుతాయని తెలిపారు.



# ఘనంగా స్వామి వారి మాస కల్యాణం

**గంపలగూడెం, నేషనలిస్ట్ వాయిస్**

ఎన్టీఆర్ జిల్లా, గంపలగూడెం మండలం, నెమలి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వేణుగోపాల స్వామివారి దేవస్థానమునందు పౌర్ణమి సందర్భంగా ఆదివారము నాడు స్వామివారి మసకల్యాణం ఘనంగా నిర్వహించినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఆలయ అర్చక బృందం ఆధ్వర్యంలో ఈ మాస కళ్యాణమనందు 17 మంది దంపతులు పీటల మీద కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బెల్లం మధుసూదన్ రావు, అధిక సంఖ్యలో భక్తుల పాల్గొన్నారు...



# ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో ఇంగ్లీష్‌పై ఆత్మవిశ్వాసం నింపిన 'స్పోకెన్ ఇంగ్లీష్ సమ్మర్ క్యాంప్'

## కలెక్టర్ చిత్రా మిశ్రా వినూత్న చొరవతో ఇంగ్లీష్‌లో తమ స్వరాన్ని వినిపిస్తున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

**కరీంనగర్, నేషనలిస్ట్ వాయిస్ మే 31**

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఆంగ్ల భాషా నైపుణ్యాలను పెంపొందించాలనే లక్ష్యంతో జిల్లా కలెక్టర్ శ్రీమతి చిత్రా మిశ్రా దూరదృష్టి, వినూత్న ఆలోచనలకు అనుగుణంగా, అదనపు కలెక్టర్ శ్రీమతి అశ్విని తానాజీ ప్రత్యేక చొరవతో నిర్వహించిన 15 రోజుల 'స్పోకెన్ ఇంగ్లీష్ సమ్మర్ క్యాంప్' నేటితో (మే 31) విజయవంతంగా ముగిసింది. ఈ ఉచిత వేసవి శిక్షణా శిబిరంలో జిల్లాలోని వివిధ జడ్పీ ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొని ఇంగ్లీష్ మాట్లాడే నైపుణ్యాలను మెరుగుపరుచుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ప్రపంచ స్థాయి పోటీలకు సిద్ధం చేయాలనే జిల్లా కలెక్టర్ శ్రీమతి చిత్రా మిశ్రా సంకల్పానికి ఈ కార్యక్రమం నిదర్శనంగా నిలిచింది.

### నైపుణ్యాల బోధన అత్యుత్తమ సౌకర్యాల కల్పన

పారామిత హెరిటేజ్ స్కూల్ డైరెక్టర్ ప్రిన్సిపాల్ ప్రతిరోజూ విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు నిర్వహించారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా, వివిధ సరదా కార్యక్రమాలు, సంభాషణా వ్యాయామాల ద్వారా ఇంగ్లీష్ మాట్లాడే నైపుణ్యాలు మరియు ప్రాథమిక వ్యాకరణ అంశాలను బోధించారు. ఈ శిక్షణా శిబిరం నిర్వహణకు పారామిత స్కూల్ ఆవరణలో అత్యుత్తమ వసతులు, ల్యాబ్ సౌకర్యాలు కల్పించిన పారామిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాద్ రావు కి మండల విద్యాధికారి శ్రీ ఎ. ప్రభాకర్ రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపు

క్యాంప్ ముగింపు సందర్భంగా విద్యార్థుల నుండి సేకరించిన ఫీడ్‌బ్యాక్ ఫారాల ప్రకారం, ఇంగ్లీష్ నేర్చుకోవడంపై విద్యార్థులలో గణనీయమైన మార్పు కనిపించింది.నర్సింగోజు సహస్ర (10వ తరగతి), జెడ్పీహెచ్ఎస్ ఒద్యారం మాట్లాడుతూ, "ఈ క్యాంప్‌కు రాకముందు నాకు ఇంగ్లీష్‌లో మాట్లాడాలంటే చాలా భయం ఉండేది. కానీ హనుమంతరావు సార్ మమ్మల్ని ఎప్పుడూ తప్పులు చేసినా ధైర్యంగా మాట్లాడమని ప్రోత్సహించారు. ఇప్పుడు నాలో ఆత్మవిశ్వాసం పెరిగి, ఇంగ్లీష్‌లో సులభంగా మాట్లాడగలుగుతున్నాను" అని తెలిపారు. మణిశైలు, టీజీఎంఎస్ ఎలగందల్ మాట్లాడుతూ, "రోజువారీ వర్క్‌షీట్లు, స్పీకింగ్ ప్రాక్టీస్ కార్యక్రమాలు నా ఇంగ్లీష్ పరిజ్ఞానాన్ని పూర్తిగా మార్చేశాయి. ఇప్పుడు ఇంగ్లీష్ పాఠ్యపుస్తకాలను ధైర్యంగా చదవగలననే నమ్మకం వచ్చింది" అని చెప్పారు. సలువాజీ సాయినిత్య (9వ తరగతి), జెడ్పీహెచ్ఎస్ ఒద్యారం మాట్లాడుతూ, "పారామిత స్కూల్‌లో మాకు కల్పించిన వసతులు, వ్యక్తిగత శ్రద్ధ, ప్రోత్సాహం వల్ల ఇంగ్లీష్ నేర్చుకోవడం చాలా సులభమైంది. ఈ క్యాంప్ నా ఆత్మవిశ్వాసాన్ని ఎంతో పెంచింది" అని పేర్కొన్నారు. విద్యార్థుల స్పందనలను బట్టి ఈ శిబిరం వారి ఇంగ్లీష్ సంభాషణా నైపుణ్యాలను మెరుగుపరచడమే కాకుండా, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి భవిష్యత్తులో మరింత మెరుగైన అవకాశాలను అందిపుచ్చుకునే దిశగా వారిని ప్రోత్సహించినట్లు స్పష్టమైంది.






### సర్టిఫికెట్ల పంపిణీ

క్యాంప్ ముగింపు సందర్భంగా విద్యార్థులకు మండల విద్యాధికారి ఎ. ప్రభాకర్ రావు పారామిత హెరిటేజ్ స్కూల్ డైరెక్టర్ హనుమంతరావు చేతుల మీదుగా పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ గొప్ప అవకాశాన్ని కల్పించిన జిల్లా కలెక్టర్ శ్రీమతి చిత్రా మిశ్రా కి, అదనపు కలెక్టర్ శ్రీమతి అశ్విని తానాజీ కి, అలాగే పారామిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాద్ రావు కి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలి ఎమ్మెల్యే కోరం కనకయ్య - లూసీ

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 31**

కామేపల్లి వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ముచ్చర్ల లో నూతనంగా ఏర్పాటు చేసిన శతకోటి భద్రమ్మ భద్రయ్య ఫిల్లింగ్ స్టేషన్ ను ఎమ్మెల్యే కోరం కనకయ్య, ముఖ్యఅతిథి ముచ్చర్ల సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీతో కలసి రిబ్బన్ కత్తిరించి ఆదివారం ప్రారంభించారు. ద్విచక్ర వాహనదారులకు ఎమ్మెల్యే పెట్రోల్ కొట్టారు. అనంతరం ఏర్పాటైన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వాహనదారుల ప్రయోజనార్థం బశీకు ఏర్పాటు చేయటం గొప్ప విషయం అన్నారు. నిర్వాహకులు శతకోటి వీరచంద్ర రావు, వివిధ పార్టీల నాయకులు మల్లీ బాబు యాదవ్ , చిదంబర రావు, విష్ణువర్ధన్ రెడ్డి, హనుమంతరావు, మహేంద్ర కుమార్, మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.








# ప్రపంచ పొగాకు దినోత్సవాన్ని వ్యతిరేకించిన - రాకం

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 31**

పెవిలియన్ గ్రౌండ్ లోని నడక సాధకుల కమిటీ ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహించి,వినూత్నంగా పది అడుగుల సిగరెట్ తయారు చేసి దానిని దహనం గావించి పొగాకును వివిధ రకాలుగా వినియోగించడం ద్వారా వచ్చే అనర్థాలపై అవగాహన కలిగించారు.అనంతరం పొగాకు వ్యతిరేక ప్రతిజ్ఞను సభ్యులు చేశారు.కార్యక్రమంలో కమిటీ సభ్యులురామనాథం, రాకం శ్యామ్ బాబు, విజయ్,దామోదర్ రెడ్డి,సత్యం,మురళీ, మందా వెంకటేశ్వర్లు,శ్రీనివాస్,వెంకట్,నరసింహారావు,డాక్టర్ రామకృష్ణ,మాధవి, రమ, పద్మ,రమశేఖరం తదితరులు పాల్గొన్నారు



# నిషేధిత నల్ల బెల్లం పట్టిక పట్టివేత - ఎస్సై మహేందర్ రెడ్డి

**తొర్రూరు మే 31 (నేషనలిస్ట్ వాయిస్)**

31 మే ఆదివారం రోజున తొర్రూరు తిరుమల గిరి క్రాస్రోడ్ పాల కేంద్రం దగ్గర పీఎస్ సిబ్బందితో పెట్రోలింగ్ చేయుచుండగా సుమారు ఉదయం 08-30 గంటలకు తొర్రూర్ పాల కేంద్రం వద్దకు రాగా అదే సమయమున తిరుమలగిరి నుండి తొర్రూర్ కు వస్తున్న తెల్లని స్విఫ్ట్ కారు దాని నెంబర్ జి జే 05 జె బి 0969 గల కారును నడుపుతున్న డ్రైవరు మమ్ములను చూసి తడ బడుతూ తన కారు ను రోడ్డు పక్కకు ఆపి మమ్ములను చూసిపారిపోతుండగా,అతనిని పట్టుకొని అతని పేరు తెలుసుకొనగా జాకర్ గణపత్, తండ్రి: హనుమాన్ రాం, వయసు: 32 సంవ, కులం: చౌదరి, వృత్తి: రైలింగ్ వర్క్ అని నరసంపేట రోడ్డు, మహబూబాబాద్, కేకర్ గ్రామం మరియు మండలం, భార్మేర్ జిల్లా, రాజస్థాన్ స్టేట్ అని చెబుతూ, తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని ఆశతో అతను ఒక కారు కొనుకొని దానిలో ప్రభుత్వము నిషేధించిన నల్ల బెల్లం, పట్టికని కర్ణాటక స్టేట్ లోని బీదర్ దగ్గర కొని తాను డోర్నకల్ గ్రామ చుట్టూ పక్కల వున్న తాండాలలో ఎక్కువ ధరకు అమ్ముటానికి వెళుతున్నట్టు తెలిపినాడు. అట్టి కారులో 17 బస్తాల నల్ల బెల్లం, ఒక బస్తా పట్టిక, మొత్తం 8.50 క్వింటాళ్ల నల్ల బెల్లం, 50 కేజీల పట్టిక వుంది. వీటి విలువ మొత్తం రూ.93,000/- వుంటుంది అనగా.అతని పై కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నట్టు తొర్రూరు ఎస్సై మహేందర్ రెడ్డి తెలిపారు.




# అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలి - సర్పంచ్ గోదారి రాజేంద్రప్రసాద్

**చిన్నారుల సమగ్ర అభివృద్ధికి అంగన్వాడి కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, ప్రభుత్వం అందిస్తున్న సేవలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని కేశవపట్నం గ్రామ సర్పంచ్ గోదారి రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చారు.**

**శంకరపట్నం మే 31, ( నేషనలిస్ట్ వాయిస్ ) :**

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోని కేశవపట్నం-2 అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాల సందర్భంగా శనివారం "అమ్మ మాట అంగన్వాడి బడిబాట" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గోదారి రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఐదు సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారిని అంగన్వాడి కేంద్రాలకు పంపించడం ద్వారా వారి శారీరక, మానసిక, సామాజిక వికాసానికి బలమైన పునాది పడుతుందని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం, ప్రాథమిక విద్య, ఆరోగ్య సేవలు, టీకాలు, గర్భిణులు మరియు బాలింతలకు అందించే సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు.ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ మాట్లాడుతూ, మూడు సంవత్సరాలు నిండిన ప్రతి చిన్నారిని తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రంలో చేర్పించాలని కోరారు. అంగన్వాడి కేంద్రాల్లో ఆటపాటలు, కథలు, విద్యా సంబంధిత కార్యక్రమాల ద్వారా చిన్నారుల్లో నేర్చుకునే సామర్థ్యం పెంపొందడంతో పాటు సామాజిక నైపుణ్యాలు, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం అభివృద్ధి చెందుతాయని వివరించారు. తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అంగన్వాడి సేవలను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు యూనిఫాంలను పంపిణీ చేశారు. అనంతరం అంగన్వాడి సేవల ప్రాముఖ్యత, బాలల విద్య, పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో చిన్నారులు, తల్లులు, అంగన్వాడి సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆకుబత్తిని విజయ్, గ్రామ





కార్యదర్శి నరసయ్య, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, తల్లులు, గ్రామ పెద్దలు మరియు చిన్నారులు పాల్గొన్నారు.

# చిన్నారి క్రిదారాజ పుట్టిన రోజు వేడుకలు

**బి ఆర్ ఎస్ యువ నాయకులు మణిరాజ్ రాధ గారాల పట్టి.**

**కౌన్సిలర్ చకిలేల అలివేణి నాగరాజు దంపతుల మనవరాలు.**

**క్రిదా రాజ్ ను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

**తొర్రూరు మే 31 (నేషనలిస్ట్ వాయిస్ )**

తొర్రూర్ మున్సిపల్ కౌన్సిలర్ చకిలేల అలివేణి నాగరాజు దంపతుల మనవరాలు బిఆర్ఎస్ యువ నాయకులు చెక్ వేల మణిరాజ్ రాధా దంపతుల గారాలపట్టి చిన్నారి క్రిదారాజ్ మొదటి పుట్టిన రోజు వేడుకలు శనివారం సాయంత్రం హైదరాబాద్ గండిపేట ఓగా కన్వెన్షన్ హాల్లో అంగ రంగ వైభవం గా నిర్వహించినారు. పుట్టినరోజు వేడుకలలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొనిచిన్నారినీఆశీర్వదించినారు. మాజీ మంత్రి తో పాటు పాలకుర్తి నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు తొర్రూరు మున్సిపల్ మణి రాజ్ బంధుమిత్రులు నాయకులు కౌన్సిలర్ లు పాలకుర్తి నియోజకవర్గ,ప్రజా ప్రతినిధులు పాల్గొని చిన్నారి నీఆశీర్వదించినారు.



# తెలుగు జాతి ఆత్మగౌరవం ఎన్టీఆర్: తుమ్మల

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 31:**

తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహానేత నందమూరి తారక రామారావు అని, ఆయన చూపిన సేవా స్ఫూర్తితో సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఎన్టీఆర్ 103వ జయంతి సందర్భంగా కమ్మ మహాజన సంఘం ఆధ్వర్యంలో ఖమ్మంలోని స్వర్ణభారతి కమ్మవారి కళ్యాణ మండపంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి హాజరైన మంత్రి మాట్లాడుతూ, ఎన్టీఆర్ ఒక వ్యక్తి కాదని, తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానేత అని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఆయన అమలు చేసిన పథకాలు నేటికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని, సామాజిక బాధ్యతతో కమ్మ మహాజన సంఘం చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయమని మంత్రి తెలిపారు. ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సమాజానికి మరింత మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ శిబిరంలో కాన్సర్, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, చర్మవ్యాధులు, నేత్ర, స్త్రీరోగ, శిశు, ఈఎన్టీ, యూరాలజీ, న్యూరో తదితర విభాగాలకు చెందిన ప్రముఖ వైద్యులు సేవలు అందించారు. అలాగే రక్తపరీక్షలు, షుగర్, బీపీ, ఈసీజీ, ఎక్స్‌రే, మామోగ్రామ్ తదితర వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలకు కాన్సర్ నిర్ధారణ పరీక్షల కోసం అత్యంత విలువైన వాహనాలను, పరికరాలను సంఘం సభ్యులు బత్తినేని ప్రకాష్ సమకూర్చారు. పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. శిబిరం విజయవంతం కావడంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఖమ్మం శాఖ, కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్, వైద్యులు, దాతలు, స్వచ్ఛంద సేవకులు అందించిన సహకారం ప్రశంసనీయమని మంత్రి అన్నారు. కార్యక్రమం నిర్వహించిన కమ్మ మహాజన సంఘం ప్రతినిధులను మంత్రి అభినందించగా, శిబిరం విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ మేయర్ నీరజ, తుమ్మల యుగంధర్ కమ్మ మహాజన సంఘం అధ్యక్షుడు కొల్లు రఘు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి చావా రాము, ఉపాధ్యక్షురాలు కర్నాటి రమాదేవి, సహాయ కార్యదర్శి వజ్జా శ్రీనివాసరావు, కోశాధికారి తుళ్లూరి నిర్మలకుమారి, కార్యవర్గ సభ్యులు మోతుకూరి సత్యనారాయణ, నల్లమల ఆనంద్, మేదరమెట్ల స్వరూపరాణి, డాక్టర్ పోతినేని భూమేశ్వరరావు, తుమ్మలపల్లి నాగేశ్వరరావు, కోలేటి నవీన్, నంబూరి ప్రసాద్, తాళ్లూరి మురళీకృష్ణ, బండి రవికుమార్, బతినేని ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.





# పటాన్చెరు: ఆరు-గ్యారంటీల అబద్ధాలపై గుడెం మహిపాల్ రెడ్డి ఫైర్;

## కాంగ్రెస్ పాలనను దుయ్యబట్టిన బహిస

## బీఆర్ఎస్ సభ్యత్వ ర్యాలీ ప్రారంభం;

## జిఎంఆర్‌లోనియోజకవర్గ స్థాయి అవగాహన శిబిరం

**పటాన్చెరు / నేషనలిస్ట్ వాయిస్:**




పటాన్చెరు డివిజన్‌లో బీఆర్ఎస్ పండగ వాతావరణంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం జోన్‌లలో డిజిటల్ సభ్యత్వ రచనపై బూత్-లెవల్ కార్యకర్తలకు శిక్షణరాబోయే జిహెచ్ఎంసీ ఎన్నికల్లో 9 డివిజన్లో గులాబీ జెండా ఎగురవేస్తామని సీఎం కేసీఆర్‌కు బహుమతి ఇవ్వనున్నాం: జెఎంఆర్ "ఎప్పుడైనా ఎన్నికలు వచ్చినా గులాబీ వెంట" ఎమ్మెల్యే గుడెం మహిపాల్ రెడ్డిఇండ్ల కూల్చివేతలు, రైతుల బుద్ధి, నిరుద్యోగుల ఆవేదనలపై కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర విమర్శలు "ఇండిరమ్మ పాలన ప్రజలను అష్టకష్టాలకు గురి చేస్తుంది" గుడెం మహిపాల్సీఎస్ఆర్ నిధులు స్థానిక అభివృద్ధికి ఆంక్షించకపోతే భారీ ప్రజా ఉద్యమం హెచ్చరింపులు డబుల్ బెడ్‌రూం హౌసింగ్‌లో స్థానికులకు 10% కోటా తప్పనిసరి కావాలని డిమాండ్"పటాన్చెరు నియోజకవర్గం బీఆర్ఎస్‌కు కంచుకోట" సభ్యత్వ నమోదు రికార్డు స్థాయిని చూపిస్తామని ఇంచార్జ్ ఎర్రొళ్ల శ్రీనివాస్ తూర్పు ప్రచారంలో పార్టీ కార్యకర్తలందరూ కుటుంబ సభ్యులుగా చూస్తున్నామని ఎమ్మెల్యే ఘోషఐదు మున్సిపాలిటీలలో క్లీన్ స్వీప్ వైభవంపై ఆధారంగా 9 డివిజన్లలోనూ గెలుపు ఆశాభావం ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా చూసుకుంటున్నాం నాయక త్యాగాలకు గుర్తుపటాన్చెరు: మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, మున్సిపల్ చైర్మన్లు, సీనియర్ నాయకులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.




# చాకలి ఐలమ్మ వ్యవసాయ మార్కెట్‌లో నిలిచిపోయిన ధాన్యం రవాణా

## మూడు రోజులుగా మార్కెట్ యార్డులోనే 25 ట్రాక్టర్లు, 9 డీసీఎంలు, 5 లారీలు

## రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై ఆరోపణలు

**జనగామ జిల్లా, మే 31 (నేషనలిస్ట్ వాయిస్):**


జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యం కొనుగోలు, రవాణా ప్రక్రియలో తీవ్ర జాప్యం చోటుచేసుకోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మార్కెట్ యార్డులో ధాన్యం లోడుతో వచ్చిన 25 ట్రాక్టర్లు, 9 డీసీఎంలు, 5 లారీలు గత మూడు రోజులుగా నిలిచిపోయినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం రైతులకు మద్దతుగా పనిచేస్తున్నట్లు ప్రకటిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. ధాన్యం కొనుగోలు అనంతరం వెంటనే రవాణా చేపట్టాల్సి ఉండగా, అధికారులు సమన్వయం లోపంతో వ్యవహరిస్తుండటంతో వాహనాలు మార్కెట్ ప్రాంగణంలోనే నిలిచిపోయాయని వారు తెలిపారు. తీవ్ర ఎండల మధ్య ధాన్యం నిల్వ ఉండటంతో నాణ్యత దెబ్బతినే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాహనాలు రోజుల తరబడి నిలిపివేయడంతో అదనపు ఖర్చులు భరించాల్సి వస్తోందని, డ్రైవర్లు, కూలీలకు చెల్లింపులు చేయడం కూడా భారంగా మారిందని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వంపై రైతులకు విశ్వాసం కలిగే విధంగా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, మార్కెట్‌లో నిలిచిపోయిన ధాన్యాన్ని వెంటనే తరలించి రైతుల సమస్యలను పరిష్కరించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని రవాణా ప్రక్రియను వేగవంతం చేయాలని కోరుతున్నారు.



# బొంకురి సుభాష్ సుచిత్ర దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు

## పాస్టర్ మిట్టపల్లి సురేందర్ ప్రత్యేక అభినందనలు

**పెద్దపల్లి జిల్లా: మే 31 నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**



పెద్దపల్లి సీనియర్ జర్నలిస్ట్ బొంకురి సుభాష్ సుచిత్ర దంపతుల పెళ్లిరోజు సందర్భంగా పాస్టర్ మిట్టపల్లి సురేందర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాస్టర్ మిట్టపల్లి సురేందర్ మాట్లాడుతూ, బొంకురి సుభాష్ పాత్రికేయ రంగంలో నిబద్ధతతో సేవలందిస్తూ ప్రజా సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువస్తున్నారని కొనియాడారు. సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరిస్తూ ప్రజల విశ్వాసాన్ని పొందిన జర్నలిస్టుగా ఆయన ప్రత్యేక గుర్తింపు సాధించారని పేర్కొన్నారు. కుటుంబ జీవితంలో సుచిత్ర అందిస్తున్న సహకారం, ప్రోత్సాహం వారి దాంపత్య జీవితాన్ని మరింత బలపరిచిందన్నారు. దైవ సేవతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న పాస్టర్ మిట్టపల్లి సురేందర్, కుటుంబ విలువలు, ప్రేమ, ఐక్యత సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఎల్లప్పుడూ ఆకాంక్షిస్తుంటారు. ఈ నేపథ్యంలో బొంకురి సుభాష్ సుచిత్ర దంపతులు దేవుని ఆశీర్వాదాలతో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో నిండిన జీవితాన్ని కొనసాగించాలని ఆయన ప్రార్థించారు. ఇలాంటి పెళ్లిరోజులు మరెన్నో జరుపుకోవాలని, కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల ప్రేమాభిమానాల మధ్య ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. దేవుని కృప వారి కుటుంబంపై సమృద్ధిగా ఉండాలని, ప్రతి అడుగులో విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు, దైవజనులు, మిత్రులు

# కవిత సమక్షంలో తెలంగాణ రక్షణ సేన లో చేరికలు

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

కరీంనగర్ జిల్లా శాతవాహన యునివర్సిటీ జెఎసి అధ్యక్షుడు టిఆర్ఎస్ విద్యార్థి విభాగం జిల్లా నాయకుడు చెన్నమల్ల చైతన్య, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు గుగులోతు దివ్య, చింతకుంట మాజీ వార్డ్ సభ్యుడు గుర్రం సత్యం గౌడ్, బిఆర్ఎస్ యువజన విభాగం జిల్లా నాయకుడు లింగంపల్లి శ్రీనివాస్ లతోపాటు పలువురు విద్యార్థి యువజన, మహిళ నాయకురాళ్ళు ఈ రోజు హైదరాబాద్ లోని కేంద్ర కార్యాలయంలో కరీంనగర్ జిల్లా బాధ్యులు గుంజపడుగు హరిప్రసాద్ ఆద్వర్యంలో తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవితమ్మ సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరినారు వారికి కవిత కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ అధ్యక్షురాలు శ్రీమతి కవిత మాట్లాడుతూ ఈ ప్రభుత్వం రైతు డిస్కం ఏర్పాటు చేసి మిగతా రెండు డిస్కంలు ప్రైవేట్ పరం చేసే కుట్ర చేస్తుందని ఉచిత విద్యుత్ తీసేసి మోటార్లకు మీటర్లు పెట్టే ప్రయత్నం ముఖ్యమంత్రి చేస్తున్నాడని. రైతులకు నష్టం చేసే రైతు డిస్కం కు ఈఆర్సీ ఎట్టి పరిస్థితుల్లో పర్మిషన్ ఇవ్వొద్దని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఒకవేళ పర్మిషన్ ఇస్తే సుప్రీంకోర్టుకు వెళ్లైనా సరే దాన్ని అడ్డుకుంటామన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సంస్కరణల పేరుతో చేస్తున్న కుట్రలకు రాష్ట్ర సర్కార్ వత్తాసు పలుకుతోందని కవిత అన్నారు. మా ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ రాష్ట్రంలో ఉచిత విధ్యా ఉచిత వైద్యం కచ్చితంగా అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు లాకావత్ రూప్ సింగ్, లింగంపల్లి నాగరాజు, మల్లారెడ్డి, బుడిగె పర్శారం గౌడ్, శ్రీనివాస్ గౌడ్, బండ అశోక్, కొండపాక రాకేష్ రెడ్డి సబ్బు నాగరాజు నాగునురి రమేష్ చారి, పూజా తదితరులు పాల్గొన్నారు

# జెండా పండుగ విజయవంతానికి కార్యకర్తలు కృషి చేయాలి

## తెలంగాణ రక్షణ సేన కుత్బుల్లాపూర్ నాయకుల పిలుపు

**కుత్బుల్లాపూర్, మే 31 (నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి):**

తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో మే 20 నుంచి జూన్ 20 వరకు నిర్వహిస్తున్న జెండా పండుగ కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ ఇన్‌చార్జిలు ఎత్తరి మారయ్య, పడాల మనోజ్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో పార్టీ బలోపేతం, సభ్యత్వ విస్తరణ, ప్రజల్లో పార్టీ సిద్ధాంతాల ప్రచారం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, జెండా పండుగ కార్యక్రమాలను ప్రతి డివిజన్‌లో విజయవంతంగా నిర్వహించడంతో పాటు పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలకు సూచించారు. రాష్ట్ర నాయకురాలు కవితమ్మ నాయకత్వాన్ని ప్రతి డివిజన్, ప్రతి బస్తీలో మరింత బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అలాగే పాంచజన్యం పచ్చ జెండాను ఇంటింటికీ చేర్చుతూ తెలంగాణ రక్షణ సేన ఆశయాలు, సిద్ధాంతాలను ప్రజలకు వివరించాలని కోరారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ పార్టీకి ప్రజల్లో మరింత ఆదరణ పెంచేలా ప్రతి కార్యకర్త పనిచేయాలని నాయకులు సూచించారు. ఈ సమావేశంలో నియోజకవర్గానికి చెందిన ముఖ్య నాయకులు, మహిళా నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎల్లమ్మ తల్లి దీవెనలతో కమాన్ నిర్మాణం త్వరలో పూర్తి చేస్తాం: తాండ్ర శంకర్ బాబు

**శంకరపట్నం, మే 31 ( నేషనలిస్ట్ వాయిస్ ) :**

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలో జరుగుతున్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాండ్ర శంకర్ బాబు కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో మొక్కులు చెల్లించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం మీడియాతో మాట్లాడిన తాండ్ర శంకర్ బాబు, ఎల్లమ్మ తల్లి కృపతో ఆలయ కమాన్ నిర్మాణ బాధ్యతను దాతగా స్వీకరించినట్లు తెలిపారు. భక్తుల రాకపోకలకు మరింత సౌకర్యవంతంగా ఉండేలా నిర్మిస్తున్న కమాన్ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, వాటిని అతి త్వరలో పూర్తి చేసి ప్రజలకు అంకితం చేయనున్నట్లు వెల్లడించారు. జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన సదుపాయాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ నిర్మాణాన్ని చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఎల్లమ్మ తల్లి అనుగ్రహంతో ఈ కార్యక్రమం విజయవంతంగా పూర్తవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఎల్లమ్మ తల్లి కటాక్షం ఎల్లప్పుడూ ప్రజలపై, ప్రాంత అభివృద్ధిపై, తమ కుటుంబంపై ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు తాండ్ర శంకర్ బాబు పేర్కొన్నారు. జాతర మహోత్సవాలు విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.



# నర్సంపేట కాలనీలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

## ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చొరవతో నూతన బోరు ఏర్పాటు

## ప్రజల అవసరాలే ప్రభుత్వ ప్రాధాన్యత సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్

**(నేషనలిస్ట్ వాయిస్) మే 31, పినపాక ప్రతినిధి.**

ఈరోజు కరకగూడెం మండలం, రఘునాథపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని నర్సంపేట కాలనీలో గ్రామ ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక చొరవతో మంజూరైన నూతన బోరు పనులను పూజ చేసి సర్పంచ్ పో లేబోయిన రాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ పాల్గొని మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన తాగునీటి సౌకర్యాలను కల్పించడంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఎల్లప్పుడూ ముందుంటారని, గ్రామాల అభివృద్ధి మరియు ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొప్పు కాంతారావు, తాటిగూడెం ఉపసర్పంచ్ గాంధర్ల రామనాథం, కాంగ్రెస్ పార్టీ నాయకులు సోలం రామకృష్ణ, జాడి శ్రీను, దుర్గం కన్నయ్య, త్రిగుళ్ల సంజీవ, పోలేబోయిన బాబు, కార్యకర్తలు, యువకులు, మహిళలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# పెద్దమ్మ క్షమించు తల్లి మీ దర్శనానికి వస్తే జేబులు చిల్లులు

## జగన్నాథపురం పెద్దమ్మ తల్లి దేవాలయంలో పిక్ ప్యాకెట్ గాళ్లు అధికం - చోద్యం చూస్తున్న పోలీస్ శాఖ

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లానేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి మే 31.**

కొండనాలిక అయిందని వైద్యుడుదగ్గరికి వెళ్తే ఉన్న నాలిక ఊడిపోయినట్లు చందంగా తయారయ్యింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జగన్నాథపురం పెద్దమ్మ తల్లి దేవాలయంలో జేబుదొంగలు అధికమయ్యారు. పెద్దమ్మ తల్లిని దర్శించుకునే లోపే జేబులు చిల్లులు చేసే ప్రబుద్ధులు తయారయ్యారు. మొక్కుబడిగా మొక్కులు చెల్లించుకోవాల్సిన భక్తులకు నిలువునా జేబు దొంగలు దోచేస్తున్నారు. ఇదంతా రోజువారి తంతుగా జరుగుతుంది అయినప్పటికీ పోలీస్ శాఖ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు ఆశ్చర్యం వేస్తుంది. పెద్దమ్మ తల్లి తల్లిని మనసారా దర్శించుకుంటే దరిద్రం పోవాలని మనసు నిండా భక్తి భావం పెంపొందించుకున్న భక్తులకు జేబుదొంగల రూపంలో నిలువు దోపిడీ అవుతున్నప్పటికీ కన్నీరు ఇంకిన కళ్ళతో భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నప్పటికీ పోలీస్ శాఖ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని భక్తులు ఆరోపిస్తున్నారు. భక్తులు తన కుటుంబంతో కలిసి తాను మొక్కిన మొక్కులకు పెద్దమ్మ తల్లికి చెల్లించుకోవాలని ఎంతో భక్తి శ్రద్ధలతో వస్తున్న భక్తులకు నిరాశ మిగులుతుంది. స్వయంగా పెద్దమ్మ తల్లి దేవాలయంలో జేబుదొంగలు విచ్చలవిడిగా వ్యవహరిస్తూ చాకచక్యంగా భక్తుల జేబులో నుంచి పర్సులను కొట్టేస్తూ వారిని మనోవేదనకు గురి చేస్తున్నారు. అయ్యో పెద్దమ్మ నిన్ను దర్శించుకునే లోపే నాకు పెద్ద నష్టం వాటిలిందని భక్తులు పెద్ద ఎత్తున కన్నీరు కన్నీరు మున్నీరు అవుతున్నారు. ఈ విషయం అనేక భక్తులకు ఎదురవుతున్నప్పటికీ పోలీస్ శాఖ పూర్తిస్థాయి నిఘా లోపించడమే ప్రధాన కారణమని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం వచ్చిందంటే చాలు ప్రతి ఒక్కరికి సెలవు దినముగా పరిగణించడంతో కుటుంబ సభ్యులతో కలిసి పెద్దమ్మ తల్లిని దర్శించుకునేందుకు పెద్ద మొత్తంలో భక్తులు హాజరవుతుంటారు. ఇదే అదునుగా భావించి జేబుదొంగలు గుడి చుట్టూ తిరుగుతూ నయవంచన చేస్తూ చాకచక్యంగా భక్తుల జేబులో నుంచి పర్స్ లను కొట్టేస్తూ వారిని అనేక విధాలుగా ఇబ్బందులు గురిచేస్తున్నారు. మా కష్టాలు తొలగి ఇకనుంచైనా జీవితం చక్కదిద్దుకోవాలని భక్తులకు ఉన్న నగదు కాస్త పర్సు రూపంలో జేబు దొంగలు పాలు కావడంతో చేసేదేమి లేక కుటుంబ సభ్యులందరూ పెద్దమ్మతల్లిని వేడుకుంటూ కన్నీరు మున్నిరవుతున్నారు.

**ఈ విషయంపై దేవాలయ ఈఓ ను నేషనలిస్ట్ వాయిస్ మేజర్ న్యూస్ వివరణ అడిగితే..**

దేవాలయంలో దొంగిలించబడ్డ పర్సులను సిసి పుటేజ్ ద్వారా పరిశీలిస్తున్నామని త్వరలోనే దొంగలు పట్టుకుంటామని భక్తులకు న్యాయం చేస్తామని దేవస్థానం ఈవో చెప్పుకొస్తున్నారు. ఆదివారం వస్తే చాలు జేబుదొంగలు గుడి చుట్టూ ప్రదర్శన చేస్తారని అమాయక జనాన్ని టార్గెట్ చేసి వారి జేబులో నుంచి చాకచక్యంగా పర్స్ లను దొంగతనం చేస్తారని ఈ విషయంలో పోలీస్ శాఖ నుంచి పూర్తిస్థాయి నిఘా పెంచాలని కోరుతున్నట్లు తెలిపారు. నిత్యం ఇలాగే వందలాది మంది భక్తులు వేడుకుంటున్నప్పటికీ సమీపంలోని పోలీస్ శాఖ ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో జేబుదొంగలు విచ్చలవిడిగా మారి పెద్ద ఎత్తున దొంగతనం జరుగుతున్నాయి.



**గుడి చుట్టూ బెల్ట్ షాపు లే.**

పవిత్రమైన దేవాలయాన్ని అపవిత్రం చేస్తూ సిండికేట్ వ్యాపారం పడగలేస్తుంది. జగన్నాథపురం పెద్దమ్మ తల్లి దేవాలయం ప్రాంగణం మొత్తం మద్యం వేరులే పారుతుంది . గుడికి బడికి దూరంగా ఉంచాల్సిన మందు షాపులు పెద్దమ్మ గుడి చుట్టూ ఆవరించడంతో మందుబాబులు మద్యం సేవించి వీరంగం సృష్టిస్తున్నారు. ఇదే తరుణంలో జేబుదొంగల సైతం మైకంతో ఊగిపోతూ అమాయక ప్రజలను మైకంలో ముంచుతూ నిలువు దోపిడీ చేస్తున్నారు. ఈ విషయంలో దేవాదాయ శాఖ కిమ్మనకుండా ఉందా తెలిసి సైతం పోలీస్ శాఖ ఎలాంటి చర్యలు చేపట్టకుండా ఉందా అనేది ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. భక్తుల పాలిట పెద్దమ్మ తల్లి దేవాలయంపై నమ్మకం పోతే ఆధ్యాత్మికం అదృశ్యమయ్యే ప్రమాదం ఉంది ఇప్పటికైనా పోలీస్ శాఖ పూర్తిస్థాయి బందోబస్తు నిర్వహించి నిఘా ఏర్పాటు చేసి జేబు దొంగలను అరికట్టాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని భక్తులు చేతులెత్తి వేడుకుంటున్నారు

# జూన్ 2 ఉద్యమకారుల ర్యాలీ విజయవంతం చేద్దాం..!

## JAC హుస్నాబాద్ నియోజక వర్గం పిలుపు

**హుస్నాబాద్, నేషనలిస్ట్ వాయిస్**

రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీని ఏర్పాటుచేయడాన్ని హుస్నాబాద్ నియోజక వర్గం ఉద్యమకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఆ కమిటీ కేవలం రాజకీయ కమిటీ లాగా ఉండడం వల్ల సమగ్రంగా లేదని, అందులో ఉద్యమ సంస్థల ముఖ్యులను , మేధావులను చేర్చాలని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ జూన్ 2 న గౌరవ మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతి పత్రం ఇవ్వడానికి నియోజక వర్గం లోని ఉద్యమకారులందరూ రాజకీయ పార్టీలకతీతంగా , ఉద్యమ సంస్థలు, ఉద్యోగ ఉపాధ్యాయ, రిటైర్డ్ ఉద్యోగులు, విద్యార్థి, యువజన, కర్షక , కార్మిక, జర్నలిస్టుల, వివిధ వృత్తి సంఘాల ఉద్యమకారులు పాల్గొనాలని జీూజ హుస్నాబాద్ నియోజక వర్గం కన్వీనర్ కవ్వ లక్ష్మారెడ్డి పిలుపు ఇచ్చినారు జేఏసీ కో కన్వీనర్ మేకల వీరన్న యాదవ్ మాట్లాడుతూ ఉద్యమ కమిటీ లో రిటైర్డ్ జడ్జి లేదా ×ూూ, ×ూూ లను కమిటీ లో సభ్యులుగా చేర్చి విస్తరించడం ద్వారా సమగ్రంగా ఉంటుందని,కేసులకు సంబంధం లేకుండా నికార్సైన ఉద్యమ కారులను గుర్తించాలని, ఉద్యమకారులకు 250 గజాల ఇండ్ల స్థలాలు, 25వేల పెన్షన్, ఉచిత విద్య, వైద్యం, ఉచిత ౧ుజ ప్రయాణం అందించాలని, ఉద్యోగ అవకాశాలు కోల్పోయిన వారికి వయస్సుతో సంబంధం లేకుండా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని తదితర అంశాలను పరిశీలించి అమలు చెయ్యాలని కోరారు, సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని మంత్రి గారికి వినతి పత్రం ఇవ్వడానికి అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. జూన్ 2న హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తా నుండి ఉదయం 9 గంటలకు ర్యాలీ ప్రారంభం అయి మీూూ క్యాంప్ ఆఫీస్ కు నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేకల వీరన్న యాదవ్, మడుప ప్రభాకర్ రెడ్డి, కోయడ కొమురయ్య, బసిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, ఐలెని మల్లికార్జునరెడ్డి, ఉప్పల వెంకటరమణా రెడ్డి, ఎడబోయిన తిరుపతి రెడ్డి, అన్వర్, గడిపే మల్లేష్, లావుడ్య కిషన్ నాయక్, ఇల్లందుల లక్ష్మణ్ , భుక్య రమేశ్ నాయక్, పి. రాజ్ కుమార్, బండి పుష్ప, బత్తుల చంద్రమౌళి, మెతుకు కొమురయ్య, ఎం. ప్రభాకర్ రెడ్డి, ఎన్. అజయ్ కుమార్, చింతల రామచంద్రం, జె. యాదగిరి, వినీత్, తదితరులు పాల్గొన్నారు.



# శంషాబాద్ లో ప్రయాణికులకు బస్సు షెల్టర్లు లేవు

మరుగుదొడ్లు లేవు కనీస వసతులకు నోచుకోని ప్రయాణికులు మహిళలకు మరుగుదొడ్లు కూడా కరువే, దూర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థినిలు మహిళలకు తప్పని మరుగుదొడ్ల తిప్పలు

జాతీయ రహదారిపై సవేరా హోటల్ వద్ద ప్రమాదకర స్థితిలో ప్రయాణికులు. ప్రజా సమస్యలను పట్టించుకోని ప్రభుత్వాలు . కొలను రమణారెడ్డి



**శంషాబాద్. మే 31. నేషనలిస్ట్ వాయిస్.**

అంతర్జాతీయ ప్రయాణికులకు ఆతిథ్యం ఇస్తున్న శంషాబాద్ లో స్థానిక ప్రయాణికులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వాలు శ్రద్ధ చూపడం లేదు. ముఖ్యంగా శంషాబాద్ పట్టణంలోని హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిపై నుంచి రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి వెళ్లే ప్రధాన దారిలో ఉన్న పట్టణ చౌరస్తాలో ప్రయాణికులు కనీస వసతులు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. శంషాబాద్ కూరగాయల మార్కెట్ నుండి సవేరా హోటల్ అన్నపూర్ణ దేవి ఆలయం వరకు ప్రతిరోజు వేళ్ళ సంఖ్యలో ప్రయాణికులు ప్రయాణం చేస్తుంటారు. బస్సులు టాక్సీలు ఆటోలు ద్విచక్ర వాహనాలు వినియోగించుకొని వేలాదిమంది ప్రయాణం చేస్తున్నప్పటికీ బస్సులె ప్రధాన రవాణా సౌకర్యంగా ప్రయాణిస్తున్న వారికి ఇటువంటి ఆర్టీసీ యాజమాన్యం కానీ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కానీ రాష్ట్ర ప్రభుత్వం గానీ ఎలాంటి వసతులు కల్పించడం లేదు. ప్రధానంగా ఈ కిలోమీటర్ మేరా ఉన్న రహదారిపై విద్యార్థినీలు, రైతులే అత్యధికంగా బస్సుల ద్వారా ప్రయాణం చేస్తుంటారు. కూరగాయల మార్కెట్ నుండి అన్నపూర్ణ టెంపుల్ వరకు దాదాపు కిలోమీటర్ మేర ఎక్కడ కూడా మహిళల కోసం విద్యార్థి నీళ్ల కోసం కనీసం ఒక మరుగుదొడ్డి లేకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరోవైపు బస్సు షెల్టర్లు సైతం లేక ఎండనక వాననక బస్సుల కోసం పడిగాపులు కాయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ కు శంషాబాద్ ప్రజలు ఏటా దాదాపు 30 కోట్ల రూపాయలు పన్నులు చెల్లిస్తున్నప్పటికీ కనీసం బస్సు షెల్టర్లు మరుగుదొడ్ల





నిర్మాణం చేపట్టకపోవడం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించాలి. కొలను రమణారెడ్డి. శంషాబాద్ పట్టణంలో ముఖ్యంగా సవేరా హోటల్ పరిసర ప్రాంతాలలో విద్యార్థినీలు బాలికలు మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తక్షణమే పరిష్కరించాలని స్థానిక నాయకుడు కోలను రమణ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజకీయాలకు అతీతంగా ఆలోచించి మహిళలకు విద్యార్థినిలకు ఉపయోగపడే విధంగా మరుగుదొడ్ల నిర్మాణం బస్సు షెల్టర్ల నిర్మాణం చేపట్టాలని ఆయన సూచించారు. శంషాబాద్ లో నూతనంగా నిర్మించిన ఫ్లైఓవర్ క్రింద ఉన్న విశాలమైన స్థలంలో మరుగుదొడ్లను నిర్మిస్తే అందరికీ ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం ఆ స్థలాన్ని టాక్సీ డ్రైవర్లు చిరు వ్యాపారులు ఉపయోగిస్తూ ఉండడంతో ఆ ప్రాంతంలో మహిళలకు విద్యార్థినిలకు ఉపయోగపడే విధంగా మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని రమణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పంట అవశేషాలను కాల్చేయకండి

**(నేషనలిస్ట్ వాయిస్) మే 31, పినపాక ప్రతినిధి.**

అశ్వాపురం:వ్యవసాయం పూర్తయిన తర్వాత పొలాల్లో మిగిలిపోయే వరి,మొక్కజొన్న, పత్తి, ఇతర పంటల అవశేషాలను చాలా మంది రైతులు త్వరగా పొలం శుభ్రం చేసుకోవాలనే ఉద్దేశంతో కాల్చివేస్తుంటారు. అయితే ఈ పంట అవశేషాల దహనం తాత్కాలికంగా సులభమైన మార్గంలా కనిపించినా,దీర్ఘకాలంలో రైతులకు,భూమికి,పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగిస్తుంది. భూసారం తగ్గిపోవడం పంట అవశేషాలను కాల్చడం వల్ల నేలలో ఉండే సేంద్రియ పదార్థాలు,సూక్ష్మజీవులు నశిస్తాయి. దీని వల్ల భూమి సారవంతత తగ్గి, దిగుబడులపై ప్రభావం పడుతుంది.పొలం ఆరోగ్యం దెబ్బతినడం అవశేషాల దహనం కారణంగా నేలలోని నత్రజని, ఫాస్ఫరస్, పొటాషియం వంటి పోషకాలు గాలిలో కలిసిపోతాయి. దీంతో రైతులు అదనపు ఎరువులు వేయాల్సి రావడంతో ఖర్చు పెరుగుతుంది. ప్రస్తుతం రైతులు పంట కాలం పూర్తి అయి తదుపరి వచ్చే పంటను త్వరగా వేయడానికి రైతులు ఈ పద్ధతిని అనుసరిస్తున్నప్పటికీ, దీని వల్ల నేల సారం, పర్యావరణం, మానవ ఆరోగ్యం మరియు వ్యవసాయ ఉత్పాదకతపై తీవ్ర ప్రతికూల ప్రభావాలు ఏర్పడుతున్నాయి.భారతదేశంలో పంట అవశేషాల దహనం సమస్య భారీ స్థాయిలో ఉంది. ప్రధానంగా వరి, గోధుమ, చెరకు పంటల అవశేషాలే ఎక్కువగా కాల్చబడుతున్నాయి. మొత్తం కాల్చే అవశేషాల్లో వరి అవశేషాల వాటా అత్యధికం. ప్రతి సంవత్సరం దేశంలో సుమారు 500–686 మిలియన్ టన్నుల పంట అవశేషాలు ఉత్పత్తి అవుతుండగా, అందులో సుమారు 90–135 మిలియన్ టన్నుల వరకు కాల్చబడుతున్నాయని అధ్యయనాలు చెబుతున్నాయి.ఇటీవల కాలంలో దేశవ్యాప్తంగా ఈ సీజన్లో 67 వేలకుపైగా పంట దహన ఘటనలు నమోదయ్యాయి. ఇందులో మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్,పంజాబ్ రాష్ట్రాలు ముందున్నాయి. తెలంగాణలో వరి, మొక్కజొన్న, పత్తి, చెరకు మరియు పప్పుధాన్యాల సాగు విస్తీర్ణం అధికంగా ఉండటంతో ప్రతి సంవత్సరం భారీ మొత్తంలో పంట అవశేషాలు ఉత్పత్తి అవుతున్నాయి. వివిధ పరిశోధనా సంస్థలు మరియు వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో ప్రతి సంవత్సరం సుమారు 180–220 లక్షల టన్నుల పంట అవశేషాలు ఉత్పత్తి అవుతున్నాయి. వీటిలో వరి పంట అవశేషాలు అత్యధికంగా 90–110 లక్షలు అవశేషాలు ఉంటాయి...





# విద్యారంగానికి విశిష్ట సేవలందించిన ప్రిన్సిపాల్ దొడ్డి భద్రయ్య పదవీ విరమణ

## - కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**(నేషనలిస్ట్ వాయిస్) మే 31, పినపాక ప్రతినిధి.**

మణుగూరు మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: విద్యా సేవలో అంకితభావం, క్రమశిక్షణకు మారు పేరుగా నిలిచి విద్యారంగంలో 37 సంవత్సరాల పాటు వివిధ హోదాల్లో సేవలందించిన తెలంగాణ రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డు గ్రహీత, ఎన్‌సీసీ అధికారి కెప్టెన్ దొడ్డి భద్రయ్య పదవీ విరమణ కార్యక్రమం మణుగూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై దొడ్డి భద్రయ్యని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, అధ్యాపకునిగా, ప్రిన్సిపాల్‌గా, పరిపాలన దక్షకుడిగా దొడ్డి భద్రయ్య చేసిన సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. వేలాది మంది విద్యార్థులకు, అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బందికి మార్గదర్శకుడిగా నిలిచి విద్యారంగ అభివృద్ధికి విశేష కృషి చేశారని ప్రశంసించారు.విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొంటూ, పదవీ విరమణ అనంతరం కూడా సమాజానికి తన అనుభవంతో సేవలందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, పూర్వ విద్యార్థులు, మండల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, విద్యార్థులు మరియు అభిమానులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహం తొలగింపుపై మాలమహానాడు ఆగ్రహం

### - భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి గుదిగొండ రామకృష్ణ

**(నేషనలిస్ట్ వాయిస్) మే 31, పినపాక ప్రతినిధి.**



అశ్వాపురం మండల కేంద్రంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని అధికారులు రాత్రికి రాత్రే తొలగించడంపై మాలమహానాడు కార్యదర్శి గుదిగొండ రామకృష్ణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించడం దళితుల మనోభావాలను దెబ్బతీసే చర్య అని మండిపడ్డారు. వెంటనే విగ్రహాన్ని యథాస్థానంలో పునఃప్రతిష్ఠించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. లేని పక్షంలో మా దళిత సంఘాలు ఏకమై మా పవర్ ఏంటో చూపిస్తాము అని మాలమహానాడు భద్రాద్రి జిల్లా కార్యదర్శి గుదిగొండ రామకృష్ణ హేచ్చరించారు.

# ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి

### మణుగూరు డిపో జేఏసీ డిమాండ్

**(నేషనలిస్ట్ వాయిస్) మే 31, పినపాక ప్రతినిధి.**

మణుగూరు: రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు ఈరోజు మణుగూరు డిపోలో ఆర్టీసీ కార్మికులు ఎర్ర బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్టీసీని పూర్తిస్థాయిలో ప్రభుత్వంలో విలీనం చేయాలనే డిమాండ్‌తో కార్మికులు తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అనంతరం ఆర్టీసీ కార్మికులు ప్రజలకు నిరంతర సేవలు అందిస్తున్నప్పటికీ, కార్మికుల న్యాయమైన డిమాండ్లు ఇంకా నెరవేరలేదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని వారు కోరారు.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు శుభవార్త అందించి, విలీన ప్రకటన చేయాలని జేఏసీ డిమాండ్ చేసింది. ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం కావడం ద్వారా సంస్థ మరింత బలోపేతం కావడంతో పాటు కార్మికులకు ఉద్యోగ భద్రత, సంక్షేమ ప్రయోజనాలు అందుతాయని వారు అభిప్రాయపడ్డారు.కార్మికుల ఆకాంక్షలను గౌరవించి రాష్ట్ర ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని మణుగూరు డిపో జేఏసీ విజ్ఞప్తి చేసింది. ఈ నిరసన కార్యక్రమంలో మణుగూరు డిపోకు చెందిన పవన్ కుమార్, మురళి, అశోక్,శ్రావణి సందీప్ వెంకటేశ్వర్లు, పూర్ణ , రాంబాబు మరియు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జారీ చేసినవారు:జేఏసీ మణుగూరు డిపో కమిటీ




# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విస్తృత పర్యటన నిర్వహించిన మద్దిశెట్టి సామేలు

### జూన్ 1 నుంచి ప్రారంభం కానున్న పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలకు శంకుస్థాపన

**భద్రాద్రి బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 31**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలోని బత్తులనగర్, కృష్ణసాగర్ తదితర గ్రామపంచాయతీలలో ఎన్సీపీ పార్టీ ఎన్డీఏ మహాకూటమి ఎన్ వై సి జాతీయ కార్యవర్గ సభ్యులు, తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఒడిశా రాష్ట్రాల ఇన్‌చార్జ్ మద్దిశెట్టి సామేలు విస్తృత పర్యటన నిర్వహించారు.ఎన్సీపీ పార్టీ ఎన్డీఏ మహాకూటమి. ఎన్ వై సి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఊకే వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జూన్ 1వ తేదీ నుంచి ప్రారంభం కానున్న పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాల కోసం నిర్మించనున్న పార్టీ దిమ్మెలకు మద్దిశెట్టి సామేలు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో సమావేశమై పార్టీ బలోపేతం, గ్రామస్థాయిలో కమిటీల ఏర్పాటు, ప్రజా సమస్యల పరిష్కారం మరియు యువతను పార్టీ వైపు ఆకర్షించే అంశాలపై చర్చించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం కోసం ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లేందుకు పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. మద్దిశెట్టి సామేలు మాట్లాడుతూ, జాతీయ నాయకత్వం ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో పార్టీ విస్తరణ కార్యక్రమాలు చేపడుతున్నామని, గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయడమే ఈ కార్యక్రమాల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి మండలంలో పార్టీ జెండా ఎగురవేయడంతో పాటు కొత్త సభ్యత్వ నమోదు కార్యక్రమాలు, కమిటీల ఏర్పాటు, ప్రజా సమస్యలపై అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అశ్వాపురం, పినపాక, కరకగూడెం, చర్ల, దుమ్ముగూడెం, బూర్గంపాడు, మణుగూరు, పాల్వంచ మండలాలకు చెందిన మండల అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పలగాని శ్రీనివాస్ గౌడ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఉకే వెంకన్న మరియు వివిధ మండలాల నాయకులు పాల్గొని పార్టీ అభివృద్ధి, రాబోయే కార్యక్రమాలపై చర్చించారు.జూన్ 1వ తేదీ నుంచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా పార్టీ జెండా ఆవిష్కరణలు, పార్టీ దిమ్మెల నిర్మాణం, సభ్యత్వ నమోదు కార్యక్రమాలు మరియు ప్రజా సమస్యలపై ఉద్యమ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు మద్దిశెట్టి సామేలు తెలిపారు.



# ముగిసిన కరీంనగర్ బిజెపి శిక్షణ తరగతులు

### 2 రోజులు....12 సెషన్స్.... కీలక నేతల దిశా నిర్దేశం...

**కరీంనగర్ ప్రజా సాక్షి**

రెండు రోజులు.... 12 సెషన్స్...., బిజెపి కీలక నేతల దిశా నిర్దేశంతో కరీంనగర్ జిల్లా బిజెపి ప్రశిక్షణ తరగతులు ఆదివారం సాయంత్రం ముగిశాయి. కరీంనగర్ బిజెపిలో వివిధ స్థాయిలో ( రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గస్థాయి ) పనిచేస్తున్న కార్యకర్తలు నాయకుల కోసం శనివారం రోజున తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ (ఎల్ఎండి ) లో గల శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ న మహా అభియాన్ పేరుతో శిక్షణ తరగతులు ప్రారంభించింది. శిక్షణా తరగతులలో 346 మంది పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు. బిజెపిరాష్ట్ర అధ్యక్షులు ఎన్ . రామచందర్ రావు శిక్షణ తరగతులను ప్రారంభించి పార్టీ సిద్ధాంతాలు, కేంద్ర ప్రభుత్వ పథకాలు, సంస్థాగత బలోపేతం , భవిష్యత్తు రాజకీయ కార్యాచరణ పై దిశా నిర్దేశం చేశారు. అలాగే పార్టీ నీ మరింత బలోపేతం చేసే దిశలో 12 కీలక అంశాలపై బిజెపి రాష్ట్ర ముఖ్య కీలక నేతలు అయ్యంగారీ ప్రభాకర్ రెడ్డి, దేవకి వాసుదేవరావు, అల్జాపూర్ శ్రీనివాస్ , బండారి శాంతి కుమార్ , రాణి రుద్రమ , , గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి , పో రెడ్డి కిషోర్ , రంజిత్ మోహన్, మురళీధర్ రావు , కడగంచి రమేష్ , కరీంనగర్ ఆర్ఎస్ఎస్ విభాగ్ ప్రచారక్ భాను జి ల ద్వారా పార్టీ శ్రేణులకు శిక్షణ ఇచ్చారు. ఒక్కో అంశంపైబిజెపి ముఖ్య నేతలు 45 నిమిషాలనుండి గంటకు పైగా ప్రసంగించారు. పార్టీ ఆవిర్భావం, సిద్ధాంతం , లక్ష్యాలు, అధికారంలో ఉన్న ప్రభుత్వాన్ని ఎలా ఎదుర్కోవాలి.? అధికారంలోకి రావాలంటే ఏమి చేయాలి..? పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయడం ఎలా..? ప్రజాక్షేత్రంలో ఏయే కార్యక్రమాలు చేపట్టాలి..? లనే ప్రధాన అంశాలే ఎజెండాగా బిజెపి రెండు రోజుల శిక్షణ తరగతులు జరిగాయి. శిక్షణ తరగతుల ముగింపు (సమరోప్) కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ గవర్నర్ సి. హెచ్ .విద్యాసాగర్ రావు హాజరై మాట్లాడారు. పార్టీ సిద్ధాంతాన్ని భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకవెళ్లి, పార్టీ నీ మరింత విస్తరించడానికి కృషిచేయాలన్నారు. శిక్షణ కార్యక్రమాల్లో చెప్పిన విషయాలను , అంశాలను ఆచరించి బిజెపి నీ బలమైన శక్తిగా తీర్చిదిద్ది, సమాజంలో మంచి నాయకులుగా, కార్యకర్తలుగా రాణించాలని ఆకాంక్షించారు. శిక్షణా తరగతుల్లో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి , మేయర్ కోలగని శ్రీనివాస్ , డిప్యూటీ మేయర్ సునీల్ రావు, మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు , జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ , మాడ వెంకటరెడ్డి , బత్తుల లక్ష్మీనారాయణ , జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవ రెడ్డి , రంగు భాస్కరాచారి, గుర్రాల వెంకట్ రెడ్డి , సాయిని మల్లేశం , ఎర్రబెల్లి సంపత్ రావు , పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, ప్రశిక్షణ కమిటీ బాధ్యులు గుజ్జ శ్రీనివాస్, ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, చింతం శ్రీనివాస్ , రాష్ట్ర నాయకులు గుగ్గిలపు రమేష్, మేకల ప్రభాకర్ యాదవ్ , పుప్పాల రఘు , దండు కొమురయ్య లతోపాటు కార్పొరేటర్లు , సర్పంచులు , ప్రజా ప్రతినిధులు , మండలాల , జోన్ అధ్యక్షులు, వివిధ మోర్చా బాధ్యులు , నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






# అంబేద్కర్ విగ్రహ తొలగింపుపై నిరసన చేసిన నాయకులు

### - ఆర్ అండ్ బి ఆఫీస్ వద్ద చెత్త కుప్పలో పడేసిన అంబేద్కర్ విగ్రహం వద్ద 6 రోజు నిరసన

**(నేషనలిస్ట్ వాయిస్) మే 31, పినపాక ప్రతినిధి.**

అశ్వాపురం:అశ్వాపురం మండల కేంద్రంలో గత ఆరు రోజుల క్రితం ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని అర్ధ రాత్రి పోలీస్ బలగాల నడుమ అధికారులు ఇష్టం వచ్చినట్లు విగ్రహాన్ని జేసీబీ తో లాక్కొని ఆర్ అండ్ బీ కార్యాలయం పక్కన చెత్తలో పడేసారు. దానికి నిరసనగా రోజు వారి కార్యక్రమంలో బాగంగా 6 వ రోజు చెత్తకుప్పలో పడేసిన విగ్రహం దగ్గర నాయకులు నిరసన తెలియజేసారు. అనంతరం నాయుకులు మాట్లాడుతూఅంబేద్కర్ విగ్రహం ఎక్కడైతే తీశారో మళ్ళీ అదే స్థానంలో పెట్టే అంతవరకూ నిరంతరం ఉద్యమాలు చేస్తామని, భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గారి విగ్రహాన్ని తొలగించిన అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, అంబేద్కర్ అభిమానులు పాల్గొన్నారు.



# పంచ కట్టు వేడుక లో పాల్గొన్న యూనియన్ నాయకులు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 31**

ప్రముఖ వ్యాపారవేత్త కందుల నరేంద్రనాథ్ దత్తు కుమారుడి పంచకట్టు వేడుక ఆదివారం ఘనంగా నిర్వహించబడింది. ఈ శుభకార్యానికి తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరియు టీ జి ఇ జె ఎ సి రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు , ఆంధ్రప్రదేశ్ పర్చూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు ముఖ్య అతిథులుగా హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మరియు. టీ జి ఇ జె ఎ సి ఖమ్మం జిల్లా చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు , టీ జి ఓ స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మరియు టీ జి ఇ జె ఎ సి ఖమ్మం జిల్లా కన్వీనర్ శ్రీ కొంగర వెంకటేశ్వరరావు, టీ జి ఓ స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, టీఎన్జీవో అసోసియేటెడ్ అధ్యక్షులు కొమరగిరి దుర్గాప్రసాద్ , టీ జి ఓ స్ జిల్లా కార్యవర్గ సభ్యులు డాక్టర్ హరీష్ , వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, ప్రముఖులు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అతిథులు చిన్నారికి ఆశీస్సులు అందజేసి, కందుల నరేంద్రనాథ్ దత్తు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో ఆనందోత్సాహాల మధ్య వైభవంగా జరిగింది.



# ఉద్యోగ విరమణ అభినందన సభ

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 41**




రాకం శ్యామ్ ఉద్యోగ విరమణ అభినందన సభ. గిరిజన సంక్షేమ శాఖలో ఉపాధ్యాయునిగా పనిచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేత ఉపాధ్యాయ అవార్డు పొంది నిత్యం సామాజిక సేవలో పాల్గొంటున్న ఆదర్శ ఉపాధ్యాయుడు రాకం శ్యామ్ ఉద్యోగ విరమణ వీడ్కోలు అభినందన సభను ఆదివారం ఖమ్మం నెహ్రూ నగర్ లోని పెన్షనర్స్ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాలల రిటైర్డ్ అధ్యాపక సంఘ రాష్ట్ర అధ్యక్షులు విద్యాసాగర్ మరియు రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం సుబ్బయ్య తాళ్లూరి వేణు ఈ అభినందన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ రాకం శ్యామ్ లాంటి ఉపాధ్యాయులు ఉద్యోగ విరమణ చేసిన సమాజ సేవకు విరమణ లేదని సామాజిక శ్రేయస్సు దృష్ట్యా రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు జరిగే కార్యక్రమాలలో తన వంతు పాత్రను పోషించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా విడుదల చేస్తున్న బడ్జెట్ లో ప్రభుత్వం సూచించిన విధంగా కాకుండా కేవలం కొంతమందికి మాత్రమే ప్రయోజనాలు విడుదల చేస్తున్నారని అలా కాకుండా నేటి వరకు పెండింగ్లో ఉన్న ఉద్యోగ విరమణ బకాయిలను ఏక మొత్తంగా చెల్లించాలని సామాజిక మాధ్యమాలలో తప్పుడు ప్రచారాన్ని ప్రభుత్వం చేయకూడదని జూన్ నెలలోగా రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు విడుదల చేయకపోతే పెన్షనర్ సంఘాలన్నీ ఏకమై ఆందోళన ఉధృతం చేస్తామని తెలిపారు. అనంతరం రాకంశం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సాదినేని పూర్ణచంద్రరావు జిల్లా కార్యదర్శి జనార్ధన్ ఖాజా మొయినుద్దీన్ హార్దిక కార్యదర్శి వెంకటనారాయణ నగర శాఖ నాయకులు సత్యనారాయణ రమణ యాదవ్ వెంకటేశ్వర్లు బాబురావు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్‌ఫీల్డ్ హైవే పై సర్వీస్ రోడ్ ఏర్పాటు చేయండి

## - ఎస్సీ, ఎస్టీలకు స్వయం ఉపాధి రుణాలు, ఉచిత బోరుబావులు మంజూరు చేయాలి

## - కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు వినతి

**ఖమ్మం, బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 31.**

ఖమ్మం జిల్లాలో గ్రీన్ ఫీల్డ్ హైవే, రైతాంగం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలతో పాటు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు కోరారు. ఈ మేరకు ఆదివారం ఆయన కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డిని హైదరాబాద్ క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఒక సమగ్ర వినతిపత్రం సమర్పించారు. ఖమ్మం – దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణంతో ఇబ్బందులు పడుతున్న జిల్లా ప్రజలకు సర్వీసు రోడ్లు నిర్మించడంతో పాటు, దళిత, గిరిజన నిరుద్యోగులకు ఉపాధి రుణాలు, పేద రైతులకు వ్యవసాయ బోరుబావులు మంజూరు చేయాలని ఆయన ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఖమ్మం నుంచి దేవరపల్లి వరకు నూతనంగా నిర్మిస్తున్న గ్రీన్‌ఫీల్డ్ హైవే పై సర్వీస్ రోడ్డు లేకపోవడం వల్ల జిల్లా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నెల్లూరి కోటేశ్వరరావు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నాగ్పూర్ – అమరావతి క్రాస్ నుంచి వైరా ఎగ్జిట్ వరకు ఉన్న 19.600 కిలోమీటర్ల నుంచి 33.200 కిలోమీటర్ల మార్గంలో రైతుల భూముల మధ్యలోంచి రోడ్డు నిర్మాణం జరిగిందని వివరించారు. దీనివల్ల పొలాలు రెండు భాగాలుగా విడిపోయి, వ్యవసాయ పనుల నిమిత్తం ట్రాక్టర్లు, హార్వెస్టర్లు వెళ్లేందుకు, పండిన ధాన్యాన్ని ఇళ్లకు చేర్చేందుకు దారి లేకుండా పోయిందని , అదేవిధంగా జిల్లా ప్రజలు కూడా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ భూములన్నీ నాగార్జున సాగర్ ప్రాజెక్టు కమాండ్ ఏరియా కింద ఉన్నాయని, రోడ్డు నిర్మాణంతో వాగులు, కాలువలు దాటి పశువులను మేతకు తీసుకెళ్లడం ప్రజలకు, రైతులకు కత్తిమీద సాములా మారిందని పేర్కొన్నారు. ఈ సమస్యకు తక్షణ పరిష్కారంగా హైవేకు ఇరువైపులా సర్వీసు రోడ్లు నిర్మించి జిల్లా ప్రజలను ఆదుకోవాలని ఆయన కోరారు.నిరుపేద దళిత, గిరిజన కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపరచడం కోసం కేంద్ర బడ్జెట్ నుంచి ప్రత్యేక రుణాలు మంజూరు చేయాలని ఈ సందర్భంగా కోటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. దినసరి కూలీలుగా ఉంటూ ఆర్థికంగా వెనుకబడిన యువత స్వయం ఉపాధి పొందేలా కేంద్ర ప్రభుత్వ పథకాలను వారికి వర్తింపజేయాలని కోరారు. ముఖ్యంగా ఖమ్మం జిల్లా సింగరేణి మండలం మాధారం,



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు మండలం ఒడ్డుగూడెం, మహబూబాబాద్ జిల్లా మండలం బాలాజీ తండా గ్రామాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగ అభ్యర్థులకు ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయల చొప్పున స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తులను మంత్రికి అందజేశారు. అలాగే, సింగరేణి మండలం మాధారం గ్రామానికి చెందిన పేద ఎస్సీ, ఎస్టీ రైతుల వ్యవసాయ భూములకు సాగునీటి సదుపాయం కల్పించాలని మంత్రిని కోరారు. సరైన నీటి వసతి లేక, సొంతంగా బోరుబావులు తవ్వించుకునే స్తోమత లేక ఎంతోమంది పేద రైతుల భూములు బీడువారుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక సాగునీటి పథకాలైన పీఎం-కుసుమ్ , పీఎంకేఎస్‌వై ద్వారా ఈ గ్రామంలోని అర్హులైన రైతులకు ఉచితంగా బోరుబావులు, పంపుసెట్లు మంజూరు చేయాలని విన్నవించారు. తాను స్వయంగా క్షేత్రస్థాయిలో రైతుల దరఖాస్తులను పరిశీలించానని, కేంద్రం ఆదుకుంటే ఆయా కుటుంబాల సామాజిక, ఆర్థిక స్థితిగతులు అనూహ్యంగా మెరుగుపడతాయని నెల్లూరి కోటేశ్వరరావు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి వివరించారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది.

# 40 వ డివిజన్ ప్రజలను కుక్కల బెడద నుండి కాపాడండి

## - వీధి కుక్కల స్వైర విహారం

## - పట్టించుకోని మున్సిపల్ అధికారులులి

## - సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**



కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని 40వ డివిజన్ హనుమాన్ నగర్, కోతిరాంపూర్, తిరుమల నగర్, బాలాజీ నగర్ ప్రజలను కుక్కల బెడద నుండి కాపాడాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు ఒక ప్రకటనలో మున్సిపల్ అధికారులను డిమాండ్ చేశారు. 40 డివిజన్లో ఎక్కడబడితే అక్కడ పదుల సంఖ్యలో కుక్కలు తిష్ట వేస్తూ దారి వెంబడి వెళ్లే పాదాచారులపై, వాహనదారులను వెంబడించి ఎగబడుతూ పై పైకి వెళుతూ స్వైర విహారం చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయని కుక్కల బెడద వల్ల రోడ్డుపై వెళ్లాలంటేనే ప్రజలు జంకుతున్నారని కుక్కలను అరికట్టడంలో మున్సిపల్ అధికారులు పూర్తిగా విఫలం చెందారని ఆయన ఆరోపించారు. కుక్కలు గుంపులు గుంపులుగా ఉండడం వల్ల రోడ్లపై ప్రజలు వెళ్లడానికి భయపడుతున్నారని పిల్లలు ఇంటికి పరిమితమవుతూ భయాందోళన గురవుతున్నారని, రాత్రి వేళల్లో కుక్కల మొరుగుడుకు నిద్రాహారాలు మానాల్సిన పరిస్థితి నెలకొందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వీధి కుక్కలను ఏరి వేయుటకు మున్సిపల్ నుండి నిధులు కేటాయించి ప్రతి వీధిలో ఉన్న కుక్కలను వెంటనే వేరే ప్రాంతాలకు తరలించాలని పాఠశాల ప్రారంభాలకు సమయం దగ్గర పడుతున్నందున పిల్లలు పాఠశాలలకు వెళ్లాలంటేనే భయాందోళనకు గురయ్యే ప్రమాదం ఉందని గతంలో చాలామంది కుక్కల దాడులకు గురి అయి ఆసుపత్రుల పాలయ్యారని, కుక్కలు కరిస్తే అనేక రకాల ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని వెంటనే మున్సిపల్ అధికారులు కళ్లు తెరిచి 4ూ డివిజన్ సందర్శించి కుక్కలను ఏరి వేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలను సమీకరించి మునిసిపల్ ముందు ఆందోళన చేస్తామని పైడిపల్లి రాజు హెచ్చరించారు.



# గంగమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి స్థల పరిశీలన

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,మే 31.**

బయ్యారం మండలం కొత్తపేట గ్రామపంచాయతీ పరిధిలోని యాదవ కులస్తుల ఆరాధ్య దైవం కులదేవత అయిన గంగమ్మ తల్లి దేవాలయం నిర్మాణం చేయుట కొరకు సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్ గ్రామస్తులు కోరగా స్పందించిన సర్పంచ్ దేవాలయం నిర్మాణం కొరకు కావలసిన భూసేకరణ కొరకు వీసం రామ్మూర్తి అడగ్గ వారి సొంత స్థలమైన గుట్టపైన ఉన్న భూమిని దానం చేయుటకు అంగీకరించారు.గుడి నిర్మాణ స్థలాన్ని సర్పంచ్, గ్రామస్తులతో కలిసి సందర్శించారు.ఈ కార్యక్రమంలో యాదవ కులస్తులు, సర్పంచ్ పాల్గొని భూదాత వీసం రామ్మూర్తిని అభినందించారు.ఈ కార్యక్రమంలో చిన్నబోయిన వెంకన్న, పరిటాల సురేష్,ఎర్రగడ్డ రాజు,చిర్ర లింగయ్య,చిర్ర కొండలరావు,ఎర్రగడ్డ వెంకన్న,చిర్ర మల్లేశం,ఎర్రగడ్డ శ్రీను,చిన్నబోయిన శీను,పరిటాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులు పర్యవేక్షించిన సర్పంచ్

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,మే 31.**


బయ్యారం మండలం సింగారం గ్రామపంచాయతీలో ఐటీడీఏ ద్వారా బానోత్ జ్యోతికి మంజూరైన ఇందిరమ్మ ఇంటి స్లాబ్ నిర్మాణ కార్యక్రమానికి సర్పంచ్ సపవత్ సరస్వతి రాందాస్ నాయక్ హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పనుల్లో నాణ్యత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు చాట్ల వెంకన్న,చెరుకుపల్లి రవి,షేక్ అబ్జల్,గుగులోత్ అమర్సింగ్, వార్డు సభ్యులు ఉపసర్పంచ్ చుంచు మమత,చుంచు అనిల్ కుమార్,చెరుకుపల్లి మనీషా అశోక్, గుగులోత్ భద్రు నాయక్,సపవత్ అనిత రాందాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోత్ మహేష్ నాయక్,గంగవత్ రాంకీ నాయక్, కొత్తపల్లి సీతారాములు,గుగులోత్ మంగీలాల్,రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# సాయి మనస్వి,ఉద్యాన్ ను ఆశీర్వదించిన సర్పంచ్ - బొల్లి జయంతి వెంకటకృష్ణ

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,మే 31**

బయ్యారం మండలం జగ్గుతండా గ్రామపంచాయతీలోని నీహా కన్వెన్షన్ హాల్ లోని నరేష్ హెయిర్ స్టైల్ యజమాని ఏలూరి నరేష్ వసుమతి దంపతుల కూతురు కుమారుడు నూతన వస్త్రాలంకరణ,పంచ కట్టు వేడుకకు సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణ హాజరై చిన్నారుల ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి డాక్టర్ సతీష్,తునికిపాటి నాగేందర్ అనుష,షైక్ హిమాం,తునికి పాటి క్రాంతి భవాని,షేక్ సైదులు ఎలగోటి సునీల్ యాదవ్ పంజలా వెంకటేష్ వాసం అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# సత్యనారాయణ గౌడ్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించిన గింజల నర్సిరెడ్డి.... నల్లమోతు లక్ష్మయ్య వెంకనర్సయ్య

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 31**

ఆదివారం ఖమ్మంలో అధ్యక్షు లు నూతి సత్యనారాయణ గౌడ్ నుమర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి గింజల నరసింహారెడ్డి, ఈ సందర్భంగా నూతనంగా డిసిసి ప్రధాన కార్యదర్శిగా పిసిసి అధ్యక్షుడు ద్వారా నియమితులైన సందర్భంగా డిసిసి అధ్యక్షులు వారిని కలిసి శాలువతో సన్మానం చేయడం జరిగింది సందర్భంగా డిసిసి అధ్యక్షు లు సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో మండల అధ్యక్షుడిగా పార్టీ కష్టకాలంలో పనిచేసినందుకు గుర్తింపుగా అధిష్టానం పదవి ఇచ్చినందుకు ఇంకా కష్టపడి కాంగ్రెస్ పార్టీలో పనిచేసి గుర్తింపు పొందాలని ఈ సందర్భంగా కోరారు కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి ఎప్పటికైనా గుర్తింపు లభిస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు భూక్య బాలాజీ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు ఆత్మ కమిటీ డైరెక్టర్ దమ్మలపాటి సత్యనారాయణ, మండల కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు రెడ బోతు గోపిరెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షు లు దొడ్డ వేణు, మండల కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపిటిసి సభ్య లు నల్లమోతు లక్ష్మయ్య, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోతు భావు సింగ్, మాజీ మండల యూత్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దేవుండ్ల రామకృష్ణ, మాజీ ఉప సర్పంచ్ బానోతు బాబు, నాయకులు నల్లమోతు వెంకట నరసయ్య, భూక్య బాలు నాయక్, బానోతు లాల్ సింగ్ నాయక్, బత్తుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు



# ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలపై అధిక భారాలకు వ్యతిరేకంగా జూన్ 1 నుంచి 8 వరకు ప్రచార ఆందోళనకు యంసిపిఐ (యు) కేంద్ర కమిటీ పిలుపు

**నేషనలిస్ట్ వాయిస్ మేడిపల్లి మే 31**



కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న సామ్రాజ్య వాద, కార్పోరేట్ పెట్టుబడి దారీ వర్గ అనుకూల విధానాలకు మరియు ప్రజలపై అధిక భారాలకు వ్యతిరేకంగా జూన్ 1 నుండి జూన్ 8 వరకు దేశవ్యాప్తంగా ప్రచారం ఆందోళన కార్యక్రమాలునిర్వహించాలని యంసిపిఐ(యు) కేంద్ర కమిటీ పిలుపు ను విజయవంతం చేయాలని యంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపు నిచ్చారు. ఆదివారం నాడు హైదరాబాద్ ఓంకార్ భవన్ నుంచి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో గాదగోని రవి మాట్లాడుతూ,అమెరికా, ఇజ్రాయెల్ అనుసరిస్తున్న సామ్రాజ్య వాద దోపిడీ విధానాన్ని మన దేశ మోదీ షా లు బలపరుస్తూ, దేశ ఆర్థిక విధానాల ను దిగజారుతున్న పట్టించుకోకుండా ప్రజలపై కేంద్ర ప్రభుత్వం మోపుతున్న పెట్రోల్,డిజిల్,వంట గ్యాస్ ధరలు, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి సామాన్యుని జీవితం అతలాకుతలం అవుతున్న కేంద్ర పాలకులు పట్టించుకోవడం మానేసి,ఆదాని, అంబానీ, లాంటి బడా కార్పొరేట్ వర్గాలకు సేవ చేస్తున్న విధానం స్పష్టం అవుతోంది అని,ప్రైవేటీకరణ ను తీవ్రతరం చేసి, ప్రభుత్వ రంగం ను, పెట్టుబడులను తగ్గించి పెట్టుబడి దారులకు కేంద్ర ప్రభుత్వం దాసోహం అవుతున్నది అని దానిలో భాగంగానే రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను తీవ్రం చేస్తుంది అని, 44 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్ లు గా తీసుకుని రావడం, విద్యుత్ రంగంలో స్మార్ట్ మీటర్ విధానం తీసుకుని రావడం,విశాల ప్రజా రంగం అయిన రైల్వే రంగం సామాన్యుని కి అందుబాటులోకి లేకుండా వందేబారత్, బుల్లెట్ రైలు ప్రవేశం చేయడం అంతా సంపన్న వర్గాల కు మోకరిల్లిటమే అని ఈ విధానాలకు వ్యతిరేకంగా యంసిపిఐ(యు) కేంద్ర కమిటీ గ్రామ, మండల, డివిజన్, జిల్లా, రాష్ట్ర స్థాయి లో ప్రచారం, ఆందోళనలు నిర్వహించాలని పిలుపు నిచ్చింది అని జూన్ 1 వ తేదీన మండల కేంద్రము లో, జూన్ 4 వ తేదీన రెవెన్యూ డివిజన్ కేంద్రాల్లో, జూన్ 5న రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోను, జూన్ 8 వ తేదీన జిల్లా కేంద్రంలో ప్రదర్శనలు, ధర్నా లు, మెమొరాండం లు రాష్ట్రపతి కి పంపాలి అని పిలుపు విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపునిచ్చారు. అభినందనలతో వనం సుధాకర్ యంసిపిఐ (యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు

# బహుజన స్ఫూర్తికుడు చిక్కపల్లి సంజీవ్!! బీఎస్పీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రధాన కార్యదర్శి గా నియామకం

## బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రాం శేఖర్ గారి చేతుల మీదుగా నియమక పత్రం అందజేత

## అంకితభావానికి దక్కిన అరుదైన గౌరవంగా బీఎస్పీ శ్రేణులు హర్షం.!

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

మహనీయుల ఆశయాల వారసుడు "చిక్కపల్లి సంజీవ్" పోరాట ప్రస్థానం(దిశ-దశ): మాటల్లో కాదు.. చేతల్లో బహుజన తత్వాన్ని జీర్ణించుకున్న నాయకుడు సంజీవ్.ఒకటి కాదు, రెండు కాదు..దశాబ్ద కాలానికి పైగా బహుజన ఉద్యమం లో అలుపెరుగని పోరాటం చేసిన నాయకుడు మన చిక్కపల్లి సంజీవ్!నమ్మిన సిద్ధాంతం కోసం.. మహనీయుల ఆశయాల సాధన కోసం ఆయన సాగించిన ప్రయాణం పూలపాన్పు కాదు. ఎన్నో అవమానాలు,మరెన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా, ఎక్కడా లొంగలేదు,ఎవరికీ తలవంచలేదు! దళిత సామాజిక ఉద్యమంలో రాష్ట్ర స్థాయి నాయకుడిగా ఎదిగి, పీడిత ప్రజల గుండె చప్పుడై నిలిచారు.


**పాటల స్ఫూర్తి ప్రజా గొంతుక:**

ఆయన కేవలం సామాజిక కార్యకర్త మాత్రమే కాదు..ప్రజా హృదయాలను కదిలించే ఒక అద్భుతమైన గాయకుడు.. విలక్షణమైన పాటల రచయిత! ఇటీవల ఆయన పాడిన 'మాన్యశ్రీ కాన్షీరామ్' పాట,ఆయన అద్భుతమైన స్వరం..సామాన్య ప్రజల గుండెల్లో బహుజన చైతన్య రగిలించింది.ఆ గొంతుకలో ఆక్రోశం ఉంది..ఆ పాటలో విప్లవం ఉంది! నిజాయితీకి,అంకితభావానికి ఎప్పటికైనా గుర్తింపు దక్కుతుందని నేడు నిరూపితమైంది.బహుజన సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు లిఇబ్రాం శేఖర్లి చేతుల మీదుగా..చిక్కపల్లి సంజీవ్ "మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా బీఎస్పీ ప్రధాన కార్యదర్శి"లిగా నియమితులయ్యారు!ఇది కేవలం ఒక పదవి కాదు.. ఆయన దశాబ్ద కాలపు నిస్వార్థ సేవకు,అంకితభావానికి దక్కిన సముచిత గౌరవం! పదవులు చూసి వచ్చే నాయకులు కొందరైతే..తన పని,పోరాటంతో పదవికే వన్నె తెచ్చే నాయకులు మరికొందరు.ఆ కోవకే చెందుతారు లిచిక్కపల్లి సంజీవ్ లి నూతన బాధ్యతలు స్వీకరించిన సంజీవ్ నాయకత్వంలో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షిస్తూ..ఆయనకు హృదయపూర్వక అభినందనలు!

# గంజాయి,మత్తు పదార్థాల నిర్మూలనే లక్ష్యంగా అర్ధరాత్రి పోలీసుల వేట

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,మే 31.**

జిల్లా ఎస్పీ డా.శబరీష్ ఆదేశాల మేరకు గార్ల బయ్యారం సర్కిల్ పరిధిలో గంజాయి వినియోగానికి ఆస్కారం ఉన్న ప్రాంతాల్లో గంజాయి,ఇతర మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టేందుకు,యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడేందుకు సీఐ రవీందర్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి గస్తీ నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ రవీందర్ ఆధ్వర్యంలో ఎస్సై ప్రశాంత్ బాబు,సిబ్బందితో కలిసి అర్ధరాత్రి వేళల్లో గంజాయి వినియోగానికి ఆస్కారం ఉన్న అనుమానిత ప్రాంతాలు,నిర్మానుష్య ప్రదేశాలు,గ్రామాల శివార్లు, అటవీ ప్రాంతాలు,చెట్ల పొదలు,ఖాళీ స్థలాలు,జనసంచారం తక్కువగా ఉండే అంతర్గత ప్రాంతాల్లో ప్రత్యేక గస్తీ నిర్వహించి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.సీఐ,ఎస్ఐ సివిల్ డ్రెస్సుల్లో ప్రత్యేక వాహనాలపై అనుమానిత ప్రాంతాల్లో రహస్య గస్తీ నిర్వహిస్తూ గంజాయి సేవించడం,విక్రయించడం,రవాణా చేయడం వంటి కార్యకలాపాలపై నిఘా పెట్టారు.అదేవిధంగా గుంపులుగా సమావేశమవడం,వికృతంగా ప్రవర్తించడం,రహస్య ప్రదేశాల్లో గుమికూడటం వంటి చర్యలపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ ఎల్.రవీందర్ మాట్లాడుతూ గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయం, వినియోగానికి పాల్పడే వారిపై ఎన్‌డీపీఎస్ చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే మత్తు పదార్థాలకు బానిసైన యువతకు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన డీ-అడిక్షన్ సెంటర్ ద్వారా కౌన్సెలింగ్, వైద్య చికిత్స అందుబాటులో ఉందని తెలిపారు.యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని గంజాయి వినియోగదారులు,విక్రయదారులు,సరఫరాదారులపై కఠిన చర్యలు కొనసాగుతాయని సీఐ పేర్కొన్నారు.అనుమానాస్పద కార్యకలాపాలు గమనిస్తే వెంటనే పోలీసు హెల్ప్‌లైన్ 8712656999 కు సమాచారం అందించాలన్నారు.





# బస్ డిపో పనులను వేగవంతం చేసి త్వరలో ప్రారంభిస్తాం

- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకంతో గ్రామీణ ప్రాంతాల్లో బస్సుల డిమాండ్ పెరిగింది
- ప్రజల అవసరాలకు అనుగుణంగా కొత్త ఆర్టీసీ బస్సుల కొనుగోలు
- ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- పెద్దపల్లి బస్ డిపో స్థలాన్ని పరిశీలించిన రాష్ట్ర మంత్రులు

**పెద్దపల్లి, నేషనలిస్ట్ వాయిస్ మే-31**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయనున్న ఆర్టీసీ బస్ డిపో పనులను వేగవంతం చేసి త్వరలోనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రతిపాదిత బస్ డిపో స్థలాన్ని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ విజయ రమణారావుతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా లిరాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ,లి ప్రభుత్వ విప్ విజయ రమణారావు, సీనియర్ మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి పెద్దపల్లికి ఆర్టీసీ బస్ డిపోను మంజూరు చేశారని తెలిపారు.బస్ డిపో పనులు కొంత ఆలస్యమైనప్పటికీ ప్రస్తుతం వాటిని వేగవంతం చేసి త్వరలో ప్రారంభించేందుకు చర్యలు చేపట్టామని మంత్రి పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలకు బస్సు కనెక్టివిటీని మరింత మెరుగుపరిచే దిశగా చర్యలు తీసుకుంటున్నామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అమల్లోకి వచ్చిన తర్వాత గ్రామాలకు ఆర్టీసీ బస్సులు నడపాలనే డిమాండ్ పెరిగిందని తెలిపారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా కొత్త ఆర్టీసీ బస్సుల కొనుగోలు ప్రక్రియ కూడా కొనసాగుతోందని, ప్రజా రవాణా వ్యవస్థలో ఆర్టీసీని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.ఆర్టీసీ కార్మికులకు సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. కార్మికులకు ఉన్న అపోహలను తొలగించుకోవాలని సూచించారు.ఉప ముఖ్యమంత్రి నాయకత్వంలో ఐదుగురు మంత్రులు, సీనియర్ అధికారులు, 40 మంది ఆర్టీసీ ప్రతినిధులతో చర్చలు జరిపి కార్మికులకు 11 శాతం పీఆర్సీ మంజూరు చేసినట్లు తెలిపారు.ఆర్టీసీ గుర్తింపు కార్మిక సంఘ ఎన్నికలు త్వరలో నిర్వహించనున్నామని, ఎన్నికైన ప్రతినిధులతో చర్చించి భవిష్యత్తులో ఆర్టీసీ విలీన ప్రక్రియను చేపట్టనున్నట్లు స్పష్టం చేశారు.విలీన ప్రక్రియలో ఎలాంటి వివాదాలు, అడ్డంకులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని, కార్మికులు అనవసర ఆందోళన చెందవద్దని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# రాష్ట్రానికే రోల్ మోడల్ 'ప్రెస్ క్లబ్' నిర్మించాలి

## - రాజ్యాంగ పరిరక్షణ వేదిక వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ

**ఖమ్మం, బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 31**






ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభమైన 'ఫోర్త్ ఎస్టేట్'ను బలోపేతం చేసే దిశగా ఖమ్మంలో అత్యాధునిక సదుపాయాలతో కూడిన రోల్ మోడల్ ప్రెస్ క్లబ్‌ను నిర్మించాలని రాజ్యాంగ పరిరక్షణ వేదిక వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. శరవేగంగా మారుతున్న సాంకేతిక యుగానికి అనుగుణంగా 100 ఇంచుల డిజిటల్ స్క్రీన్, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సదుపాయాలు, ఆడియో - విజువల్ వ్యవస్థలు, హైటెక్ కమ్యూనికేషన్ పరికరాలతో ప్రెస్ క్లబ్‌ను అభివృద్ధి చేయాలని సూచించారు. రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, సామాజిక సంస్థలు తమ అభిప్రాయాలు, విధానాలను ప్రజలకు సమర్థవంతంగా తెలియజేసేందుకు ఈ ప్రెస్ క్లబ్‌ను ఒక ప్రజాస్వామ్య వేదికగా తీర్చిదిద్దాలని అన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, యూట్యూబ్, డిజిటల్, వెబ్, ఫ్రీలాన్స్ జర్నలిస్టులు అందరూ వినియోగించుకునే విధంగా సౌకర్యాలు కల్పించాలని కోరారు. ప్రభుత్వం దీనిని దేశానికే ఆదర్శంగా నిలిచే విధంగా నిర్మించి జర్నలిస్టులకు బహుమతిగా అందించాలని అన్నారు.స్థానిక ఎన్ఎస్పి క్యాంపులో అనేక స్థలాలు ఎందరికో ఇచ్చారని, కొందరు అనర్హులకు కూడా ఇచ్చారని, ఫోర్ పిల్లర్స్ లో ఫోర్త్ పిల్లర్ గా ఉన్న 'ఫోర్త్ ఎస్టేట్' మిగతా మూడు పిల్లర్లకు పారదర్శకత, జవాబు దారితనాన్ని కూడా గుర్తుచేస్తుందని అట్లాంటి 4వ స్తంభమైన 'ఫోర్త్ ఎస్టేట్' కి స్థానిక ఎన్ఎస్పీ క్యాంపులో స్థలాన్ని కేటాయించాలని కోరారు.దేశంలోని మిగతా మూడు స్తంభాలకు ప్రభుత్వ ఉద్యోగాలు, పదవులు, ఆర్థిక భద్రత, కోట్లాది రూపాయల ఆస్తులు ఉన్నప్పటికీ 'ఫోర్త్ ఎస్టేట్'లో పనిచేస్తున్న పాత్రికేయులు ఇప్పటికీ ప్రైవేట్ సంస్థలపై ఆధారపడి జీవనం సాగించడం విచారకరమన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 79 సంవత్సరాలు దాటినా జర్నలిస్టుల సంక్షేమం, భద్రత, జీవనోపాధి అంశాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన శ్రద్ధ చూపకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రపంచ పత్రికా స్వేచ్ఛ సూచికలో భారతదేశం 147వ స్థానానికి చేరడం ఆందోళన కలిగించే విషయమన్నారు. తెలంగాణలో పత్రికా స్వేచ్ఛకు పునర్జీవనం పోసే విధంగా ఖమ్మంలోని ఎన్.ఎస్.పి క్యాంపు ప్రాంతంలో ప్రెస్ క్లబ్ నిర్మాణానికి స్థలం కేటాయించి, 50 లక్షలతో ప్రెస్ క్లబ్ హాలును నిర్మించి స్థానిక పాత్రికేయులకు బహుమతిగా ఇవ్వాలని సాదిక్ అలీ విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ, సమాచార శాఖామాత్యులు స్థానికంగా ఉండటం ఖమ్మంను జర్నలిస్టుల సంక్షేమానికి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అనుకూల అవకాశమన్నారు. ఈ లక్ష్య సాధన కోసం పాత్రికేయులు, ప్రజా సంఘాలు, రాజకీయ నాయకులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# చారిత్రక వైభవానికి ప్రతీక శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం..!

## జాతరలో కొనసాగుతున్న శతాబ్దాల సంప్రదాయం...

## మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో ఆలయ అభివృద్ధి వేగవంతం

**హుస్నాబాద్, నేషనలిస్ట్ వాయిస్**



హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి దేవాలయం కాకతీయుల కాలం నాటి చారిత్రక ప్రాధాన్యత కలిగిన ఆలయంగా ప్రసిద్ధి చెందింది. ఆలయం సమీపంలో ఉన్న చెరువుకు కూడా "ఎల్లమ్మ చెరువు"గా నామకరణం చేయడం జరిగింది. పురాతన కాలం నుంచి వైశాఖ పౌర్ణమి నుంచి జ్యేష్ఠ పౌర్ణమి వరకు నెల రోజుల పాటు అమ్మవారి జాతర వైభవంగా నిర్వహించబడుతోంది.జాతర సందర్భంగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని ఓడి బియ్యం పోయడం, బోనాలు సమర్పించడం, పట్నాలు వేసి బంధుమిత్రులతో కలిసి భోజన కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. వైశాఖ పౌర్ణమి రోజున హుస్నాబాద్ పట్టణానికి చెందిన గౌడ కులస్తులు, శాశ్వత ధర్మకర్తలుగా అమ్మవారికి బాషింగాలు కట్టి జాతరను ప్రారంభిస్తారు. జ్యేష్ఠ పౌర్ణమి రోజున బాషింగాలు విప్పి జాతరను ముగిస్తారు. ఈ సంప్రదాయ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం గౌడ ధర్మకర్తలు కొనసాగిస్తున్నారు.అలాగే సంవత్సరం పొడవునా మంగళవారం, శుక్రవారం, ఆదివారం రోజుల్లో పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. భక్తుల సౌకర్యార్థం దేవాలయ అభివృద్ధికి పలు కార్యక్రమాలు చేపట్టబడ్డాయి. గతంలో భోజనాల సమయంలో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొనగా, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చొరవతో ప్రహరీ గోడ నిర్మించబడింది. అదేవిధంగా భక్తులు విశ్రాంతి తీసుకునేందుకు మూడు షెడ్లు, శిథిలావస్థకు చేరుకున్న పోచమ్మ దేవాలయాన్ని నూతనంగా నిర్మించడం, షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు, దేవాదాయ శాఖ కామన్ గుడ్ ఫండ్ ద్వారా అన్నదాన మండపం నిర్మాణం, వేసవి కాలంలో జాతర జరిగే నేపథ్యంలో మినీ వాటర్ ట్యాంకుల నిర్మాణం వంటి అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో శాశ్వత ధర్మకర్తలు పూదరి లక్ష్మీనారాయణ గౌడ్, పచ్చిమట్ల రవీందర్ గౌడ్, పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్, పూదరి చంద్రమౌళి గౌడ్, మాటూరి గోపి గౌడ్, పచ్చిమట్ల శివ గౌడ్, పచ్చిమట్ల నరేష్ గౌడ్, బొమ్మగాని రజినీకాంత్ గౌడ్, బొమ్మగాని సదానందం గౌడ్, మాటూరి ప్రేమ్ కుమార్ గౌడ్, మాటూరి బాలయ్య, పచ్చిమట్ల మోహన్ గౌడ్, దేవాలయ ఈవో పి. కిషన్ రావు, ఆలయ పూజారి తాటికొండ పరమేశ్వర్, ఆలయ సిబ్బంది కుమారస్వామి, గీకురు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన డివిజన్ కాంగ్రెస్ కమిటీలు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

## - డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల - కొత్వాల ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి చిత్రపటానికి పాలాభిషేకం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి మే 31.**

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ లకు నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ కమిటీలు విధిగా ప్రభుత్వ పథకాలను ఇంటింటా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ డివిజన్ కమిటీల సమావేశంలో భాగంగా ఆదివారం 6వ డివిజన్ (ఇందిరా కాలనీ), 46వ డివిజన్ (పాత పాల్వంచ)లి లలో జరిగిన సమావేశాల్లో కొత్వాల మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలి నాయకత్వంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నదని, కాంగ్రెస్ శ్రేణులు ఈ పథకాలను ప్రజలకు వివరించాలని అన్నారు.

**మంత్రి పొంగులేటి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కొత్వాల**

పాల్వంచ పట్టణానికి చెందిన నాలుగు సర్వే నెంబర్లు 817, 999, 444, 727 సర్వే నెంబర్లలో క్రమబద్ధీకరణ లేక రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయనిలి, ప్రజలు అన్ని విధాలా ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకుపోగా, ఆయన వెంటనే స్పందించి, ఉన్నతాధికారులతో మాట్లాడి సర్వే నెంబర్లు సర్వే ప్రక్రియ మొదలుపెట్టడాన్ని హర్షిస్తూ కొత్వాల ఆధ్వర్యంలో పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు కొత్వాల స్వగృహంలో మంత్రి పొంగులేటి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, కార్పొరేటర్లు కొత్వాల విమలాదేవి, సీరపు సుగుణ, మాలంపాటి భవిత, డాక్టర్ బి ఎస్ రావు, రైల్వే బోర్డు మెంబెర్ వై శ్రీనివాసరెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శులు నూకల రంగారావు, నరహరి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న గౌడ్, కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, మహీపతి రామలింగం, చింతా నాగరాజు, వాసుమల్ల సుందర్ రావు, నరిగె సుజాత, పైడిపల్లి మహేష్, కందుకూరి రాము, పులి సత్యనారాయణ, దారా చిరంజీవి, ముత్యాల కోటేశ్వరరావు, షేక్ ఖాజామియా, సయ్యద్ వజీర్, పాశం నాసరయ్య, చిన్న పండు, బూసి శ్రీను, మసనం శరత్, ధర్మరాజుల రమేష్, దేశబోయిన వెంకటేశ్వర్లు, బర్ల పాపారావు, మంగ్యా, అగ్నిమండలం భాస్కర్, కరుకుల సతీష్, నిమ్మల పురుషోత్తమ్, గడదాసి వెంకట్, నాగరాజు, బండారి తేజ, బొందిలా బాలు, తిరుమలరావు, అక్కల రాంబాబు, యాటా నాని, ముదిగొండ వెంకన్న, ఎస్.కె యాకుబ్, అస్మత్ అలీ, యాకుబ్, ఎస్.కె నజీర్, లక్ష్మణ్, కట్టా శ్రీను, పాశం నర్సింహారావు, చిన్నంశెట్టి హరి, చిన్నంశెట్టి మోహన్, ముత్యాల సతీష్, లోగాని రామారావు, లోగాని రామకృష్ణ, చింతలచెర్వు రమేష్, అజిత్, సైదులు, నాగ, రావూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656